జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967



కృష్ణ | శనివారం 15 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :212 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి

- సిందూర్ బలమైన సందేశం పంపింది
- సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో రైతులకు మేలు
- జ్యోతిబా పూలే, సావిత్రిబాయి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేశారన్న రాష్ట్రపతి
- మహిళా సాధికారత కోసం పాటుపడ్డారని ద్రౌపదీ ముర్ము



## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం

- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై రాష్ట్రపతికి ప్రధాని మోదీ ప్రశంసలు
- రాష్ట్రపతి ప్రసంగం దేశ సుస్థిరతను ప్రతిబింబిస్తోందన్న ప్రధాని
- గత పదేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రస్తావించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మహిళలు, యువత, పేదల సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రస్తావన
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు సమిష్టి కృషికి పిలుపు





## భారత్ సహనాన్ని బలహీనత అనుకోవద్దు

- డిస్కవరీ డాక్యుసిరీస్ 'డీక్లాసిఫైడ్ ఆపరేషన్ సింధూర్'లో మాట్లాడిన ఎన్ఎస్ఏ
- ఆపరేషన్‌లో శత్రు శిబిరాలు, ఉగ్ర పుట్టలు ధ్వంసం చేసినట్లు ధోవల్ వెల్లడి
- పహల్గాం దాడిపై తొలిసారి మాట్లాడిన అజిత్ దోవల్
- దాడి వెనుక సూత్రధారి ఎవరని ప్రధాని మోదీ అడిగారని వెల్లడి
- ఆపరేషన్ సిందూర్ పేరిట 9 ఉగ్రశిబిరాలపై భారత్ దాడి
- నిందితులను వేగంగా గుర్తించిన నిఘా వర్గాలపై ప్రశంసలు

# తాగునీటి కొరత రానీయొద్దు

- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి**

రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార-- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల - మిగతా3లో

## కొలంబియాకు అండగా భారత్

- బంగ్లాదేశ్ డీజిల్ అభ్యర్థన, సింధూ జలాల ఒప్పందంపైనా కీలక ప్రకటన
- భూకంప బాధిత కొలంబియాకు 20 మెట్రిక్ టన్నుల వైద్య, సహాయక సామగ్రి పంపిన భారత్
- బంగ్లాదేశ్ డీజిల్ అభ్యర్థనపైనా స్పందించిన భారత విదేశాంగ శాఖ
- బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో పలు దేశాలకు ఆహ్వానాలు



## 17న భోగాపురం నుంచి రాకపోకలు ప్రారంభం

- తొలిరోజు 31 విమాన సర్వీసులు
- ఈ నెల 16 అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్ సేవలు రద్దు
- అక్కడి నుంచి సేవలందించే విమానాలన్నీ భోగాపురం నుంచే
- తొలుత తమ సర్వీసులు ప్రారంభించనున్న ఇండిగో సంస్థ



## త్వరలోనే కరవు ప్రాంత ప్రజల కల సాకారం



- చివరిదశకు వెలిగొండ పనులు: మంత్రి నిమ్మల
- అర్ధరాత్రి వెలిగొండ టన్నెల్స్‌లోకి మంత్రి నిమ్మల
- టీబీఎం మెషిన్ వెలికితీత పనుల పరిశీలన
- లైనింగ్ పనులను అధికారులు, ఏజెన్సీ ప్రతినిధుల నుంచి తెలుసుకున్న నిమ్మల

**అమరావతి**

దశాబ్దాలుగా సాగు, తాగు నీటి కోసం అల్లాడిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కరవు ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం కానుంది. ఆ ప్రాంతానికి సాగు, తాగు నీరిచ్చేందుకు చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరింది. ఈ నెల చివరి వారంలో ట్రయల్ రన్ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అప్పటిలోగా మొదటి దశ పూర్తి చేసి నీళ్లు విడుదల చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఈ నెలలోనే నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను విడుదల చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల - మిగతా3లో



## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు

- పాకిస్థాన్‌కు భారత నేతల తీవ్ర హెచ్చరిక
- సింధు జలాల ఒప్పందంపై హెచ్చరించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- ఇది తమ దేశానికి 'రెడ్ లైన్' అని వ్యాఖ్య
- తీవ్రంగా స్పందించిన భారత రాజకీయ పక్షాలు
- దుస్సాహసాలకు పాల్పడితే భూమండలంపైనే లేకుండా పోతారని ఘాటు హెచ్చరిక
- ఉగ్రవాదం ఆపేవరకు ఒప్పందం పునరుద్ధరణ అసాధ్యమని భారత్ స్పష్టం

# పరిధి దాటొద్దు

- మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి'
- జనసైనికులకు పవన్ సూచన
- టీవీలు, సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని సూచన
- వ్యక్తిగత దూషణలకు, బూతులకు వెళ్లొద్దని నేతలు, జనసైనికులకు ఆదేశం
- రియాజ్ వ్యవహారం నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం సీరియస్



**అమరావతి**

ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా వేదికలపై మాట్లాడేటప్పుడు జనసేన నాయకులు, కార్యకర్తలు తమ భాష విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎవరైనా సరే భాష, భావ వ్యక్తీకరణ విషయంలో తమ పరిధి దాటవద్దని ఆయన ఆదేశాలు జారీ చేశారు. పార్టీ శ్రేణులు పాటించాల్సిన మార్గదర్శకాలపై జనసేన కేంద్ర కార్యాలయం ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. జనసేనకు మద్దతుగా ఉండే ఒక ప్రవాసాంధ్రుడు ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశారు. ప్రకాశం జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు రియాజ్‌పై ఆయన పలు ఆరోపణలు గుప్పించారు. దీనిపై రియాజ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఆరోపణలు చేసిన వ్యక్తిని ఉద్దేశించి సోషల్ మీడియాలో బూతు పదజాలం వాడారు. రియాజ్ తీరుపై జనసైనికుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. ఈ తరహా వివాదాలకు వెంటనే చెక్ పెట్టేందుకు పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం ఏమాత్రం సరికాదని పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు. టీవీ చర్చలు, సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు పార్టీ నిర్దేశించిన - మిగతా3లో

## అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గోదావరి పుష్కరాలు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాల్లో పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించాలని, అలాగే భద్రత మరియు సమన్వయం కోసం ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి కావాలని, అదే సమయంలో నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. పనుల పురోగతిని పరిశీలించేందుకు అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించేందుకు వీలుగా దేవాదాయ శాఖ అధికారులు ఒక ప్రత్యేక డ్యాష్‌బోర్డ్‌ను అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలని, ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ లోపిస్తే వెంటనే గుర్తించి లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలని చెప్పారు. అన్ని శాఖలు సమష్టిగా పనిచేస్తేనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పుష్కరాలను విజయవంతం చేయవచ్చని, శాఖల మధ్య సమన్వయ లోపం రాకుండా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, పండితులతో పాటు సేవలందించేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలను విధిగా పరిగణనలోకి తీసుకోవాలని, పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.




# కొలంబియాకు అండగా భారత్

విదేశాంగ మంత్రిత్వ శాఖ నిర్వహించిన తాజా మీడియా సమావేశంలో భారత్‌కు సంబంధించిన పలు కీలక అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై స్పష్టత ఇచ్చింది. కొలంబియాలో ఇటీవల సంభవించిన భారీ భూకంపం నేపథ్యంలో భారత్ 20 మెట్రిక్ టన్నుల సహాయక సామగ్రిని పంపినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. బంగ్లాదేశ్ అదనపు డీజిల్ కావాలని చేసిన అభ్యర్థనపైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. ఇండస్ వాటర్ ట్రీటీపై (సింధూ జలాల ఒప్పందం) భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని మరోసారి స్పష్టం చేశారు. ఇంకా ఏయే అంశాలపై మాట్లాడారో పూర్తి వివరాల్ని చూద్దాం.

కొద్ది రోజుల కిందట కొలంబియాలో సంభవించిన భూకంపంపై భారత్ తీవ్ర సానుభూతి వ్యక్తం చేసింది. భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సంతాపం తెలిపారు. సహాయక చర్యల్లో భాగంగా వైద్య సామగ్రి, మెడికల్ పరికరాలు సహా మొత్తం 20 మెట్రిక్ టన్నుల మేర సహాయక సామగ్రిని ఆ దేశానికి పంపినట్లు వెల్లడించారు. ఇతర ఏ సహాయమైనా అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని జైస్వాల్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం నేపథ్యంలో అదనంగా డీజిల్ కావాలని ఆ దేశం చేసిన విజ్ఞప్తిపై ఎంఈఏ స్పందించింది. భారత్, బంగ్లాదేశ్ మధ్య ఇప్పటికే డీజిల్ సరఫరా కొనసాగుతోందని తెలిపిన జైస్వాల్, అదనంగా కావాలని చేసిన అభ్యర్థనను భారత్ పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. ముందుగా దేశీయ అవసరాలు, రిఫైనింగ్ సామర్థ్యం, దేశంలో అందుబాటులో ఉన్న డీజిల్ పరిమాణం వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకొని తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఎంఈఏ భారత వైఖరిని వెల్లడించింది.

**ఇండస్ వాటర్ ట్రీటీపై అదే మాట**

సింధూ జలాల ఒప్పందం విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని కేంద్ర విదేశాంగ శాఖ మరోసారి ఉద్ఘాటించింది. ఇప్పటికే ఈ ఒప్పందంపై భారత ధోరణి గురించి పలుమార్లు వెల్లడించిందని, దీంట్లో ఎలాంటి మార్పు లేదని పేర్కొంది. పాకిస్థాన్ సరిహద్దు బయట ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించే వరకు దీని ఊసు ఎత్తొద్దని గతంలోనే భారత్ తేల్చిచెప్పింది.



**వైట్‌హౌస్ రిపోర్టుపై ఏం చెప్పిందంటే?**

అమెరికా వైట్‌హౌస్ విడుదల చేసిన 'ది గ్రేట్ ట్రాన్స్‌షిప్‌మెంట్ స్కామ్' రిపోర్ట్‌పై భారత్ స్పందించింది. సుంకాల ఎగవేతకు సంబంధించిన నివేదికలో చేసిన ఆరోపణలు, అందులో అనుసరించిన విధానాన్ని భారత్ నిశితంగా పరిశీలిస్తుందని విదేశాంగ శాఖ బదులిచ్చింది. ఏదైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే భారత చట్టాలకు అనుగుణంగా నడుచుకుంటామన్నారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టానికి సంబంధించిన ప్రశ్నపై కూడా విదేశాంగ శాఖ బదులిచ్చింది. భారత్‌కు సంబంధించిన శాసనపరమైన అంశాలు దేశ అంతర్గత వ్యవహారాలని, వాటిపై నిర్ణయం తీసుకునే అధికారం భారత పార్లమెంటుకు ఉందని జైస్వాల్ తెలిపారు. ఈ అంశంపై తప్పుదారి పట్టించే రిపోర్ట్స్‌ను పట్టించుకోవద్దని సూచించారు. బంగ్లాదేశ్ ప్రధానికి భారత్ ద్వైపాక్షిక పర్యటన కోసం ఆహ్వానం పంపినట్లు జైస్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమిట్ అవుట్‌రీచ్ సెషన్‌కు హాజరయ్యేం దుకు కూడా బంగ్లాదేశ్ ప్రధానిని భారత్ ఆహ్వానించింది.

**అఫ్గానిస్థాన్, రష్యా, సింగపూర్, నేపాల్‌తో సంబంధాలపై**

ఇక అఫ్గానిస్థాన్‌తో కొన్ని నెలలుగా కీలక సంప్రదింపులు, పర్యటనలు కొనసాగుతున్నాయని ఎంఈఏ తెలిపింది. ఇరు దేశాల మధ్య అభివృద్ధి సహకారం, వాణిజ్యం, కనెక్టివిటీ తదితర రంగాల్లో భాగస్వామ్యం మరింత బలపడిందని జైస్వాల్ చెప్పారు. ప్రస్తుతం ఆ దేశంతో భారత్‌కు మంచి సంబంధాలే ఉన్నాయని, భవిష్యత్తులోనూ అదే కొనసాగించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన నార్తర్న్ సీ రూట్ వ్యాఖ్యలపై కూడా జైస్వాల్ స్పందించారు. దీనిపై రష్యాతో చర్చలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రష్యాతో భారత్‌కు పలు రంగాల్లో సహకారం ఉందని, ఇతర సంబంధిత అంశాల్లో కూడా చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నేపాల్‌తో భారత సంబంధాలపైనా ఎంఈఏ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు చాలా బలమైనవి, చారిత్రక నేపథ్యం ఉన్నవని, ప్రజల మధ్య కూడా మంచి అనుబంధం ఉందని వివరించింది. ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని చర్చించుకోవాల్సిన అవసరం ఉంటుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇక సింగపూర్‌తో మరింత సమన్వయం కోసం రెండు దేశాల నుంచి పలువురు మంత్రుల సమక్షంలో చర్చలు జరగాల్సి ఉందన్నారు. చివరగా జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో హరియాణాకు చెందిన భారత సంతతి వ్యక్తి కత్తిపోట్లకు గురై మరణించిన ఘటనపై కూడా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ ఘటనపై రణధీర్ జైస్వాల్ విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనల్లో విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు భారత పౌరుల సంక్షేమం, వారి కుటుంబాల యోగక్షేమాల కోసం పనిచేస్తాయని జైస్వాల్ తెలిపారు.

## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి చేసిన ప్రసంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రపతి ప్రసంగంలోని ఆలోచనలు దేశ బలానికి, ప్రతి భారతీయుడి ఆకాంక్షలకు నిదర్శనమని ఆయన కొనియాడారు. శుక్రవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని స్పందించారు. "స్వాతంత్ర్య దినోత్సవ వేళ రాష్ట్రపతి చాలా ఉత్తేజకరమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. ఆమె ఆలోచనలు మన దేశ శక్తిని, ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. వికసిత భారత్ నిర్మాణం కోసం పునరంకిత భావంతో పనిచేయడానికి ఆమె సందేశం మనందరికీ స్ఫూర్తినిస్తుంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, తన ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత దశాబ్ద కాలంలో దేశం సాధించిన ప్రగతిని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారతదేశం వేగవంతమైన, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని సాధించిందని తెలిపారు. "వికాస్ మరియు విరాసత్" (అభివృద్ధి, వారసత్వం) సమన్వయంతో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. 'వికసిత భారత్ @ 2047' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలు, యువత, పేదలు, రైతుల సంక్షేమ పథకాలను రాష్ట్రపతి ప్రముఖంగా ప్రస్తావించారు. గత పదేళ్లలో 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత పథకమైన 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' కింద సుమారు 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారని, వీరిలో 32 కోట్లకు పైగా మహిళలు ఉన్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా రాజకీయాల్లో వారి భాగస్వామ్యం పెరిగిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ, పరీక్షా వ్యవస్థలో అవకతవకలను అరికట్టి, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని యువతకు భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల పెట్టుబడులు పెరిగి, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని, వారి శక్తితో స్టార్టప్ వ్యవస్థ దేశ స్వర్ణ భవిష్యత్తుకు బాటలు వేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచ యవనికపై భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు పౌరులందరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్రపతి తన ప్రసంగంలో పిలుపునిచ్చారు.

## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు..



సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ చేసిన బెది రింపు వ్యాఖ్యలపై భారత రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా పాకిస్థాన్‌ను ప్రపంచ పటం నుంచే తుడిచిపెడతామని పార్టీలకతీతంగా నేతలు ముక్తకంఠంతో హెచ్చరించారు. సింధు జలాల అంశం తమ దేశానికి "రెడ్ లైన్" అని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలకు భారత నేతలు గట్టిగా బదులిచ్చారు. పాకిస్థాన్ తన గడ్డపై నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేతలోనే ఉంటుందని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోంది. ఈ విషయంపై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, "భారత్ తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే పనిచేస్తుంది. అసలు పాకిస్థాన్ స్థాయి ఎంత? ప్రపంచంలో ఏ శక్తి ఉన్నా సరే.. మేము మా ప్రయోజనాల కోసమే పనిచేస్తాం, వాటిని దృఢంగా కాపాడుకుంటాం" అని తేల్చిచెప్పారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్.పి. సింగ్ పాకిస్థాన్‌ను విమర్శిస్తూ, "గతేడాది జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ పరిస్థితి ఏమైందో షెహబాజ్ షరీఫ్ మరిచిపోయి ఉండొచ్చు. వారి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు ఎలా ధ్వంసమయ్యాయో గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు ఎలాంటి దుస్సాహసానికి ప్రయత్నించినా, పాకిస్థాన్ ప్రపంచ పటం నుంచే శాశ్వతంగా కనుమరుగవుతుంది" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి బలమైన కారణం ఉంది. పాకిస్థాన్ వైపు నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇటీవల కశ్మీర్‌లో అమాయకుల ప్రాణాలను బలిగొన్న దాడుల నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు కొనసాగించడం భారత్‌కు చాలా కష్టం" అని ఆయన వివరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్'లో మన భారత సైన్యం వారికి ఎరుపు, పసుపు, నీలం.. అన్ని రకాల లైన్లను ఎలా చూపించిందో మీరు చూసే ఉంటారు. కాబట్టి, పాకిస్థాన్ చెప్పేది భారత్ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. వారు చేసే ప్రతి పనికి వెయ్యి రెట్ల బలంతో గట్టి సమాధానం చెప్పే సామర్థ్యం భారత్‌కు ఉంది. ఈ విషయంలో యావత్ దేశం భారత ప్రభుత్వానికి, భారత సైన్యానికి అండగా నిలుస్తుంది" అని ఐఏఎన్ఎస్‌కు తెలిపారు. ఇటీవల, అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా మాట్లాడుతూ, 1960లో సద్భావన, స్నేహ స్ఫూర్తితో ఈ ఒప్పందం కుదిరిందని, కానీ గత 50 ఏళ్లుగా పాకిస్థాన్ ఈ స్ఫూర్తిని నాశనం చేసిందని పేర్కొన్నారు. ఒప్పందాన్ని నిలిపివేయడం అనేది పాకిస్థాన్ ప్రవర్తన వల్ల ఇప్పటికే నాశనమైన వాస్తవాన్ని అంగీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించారు.

# వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి

ఉగ్రవాదులు, వారికి సహాయం చేసేవారు ఎక్కడ దాక్కున్నా సరే, వారి చర్యల ఫలితాలను అనుభవించక తప్పదనే బలమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ వారికి? పంపిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్ఘాటించారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడమనేది దేశ ప్రయోజనాలకు, ముఖ్యంగా రైతుల ప్రయోజనాలకు ఒక నిర్ణయాత్మకమైన చర్య అని పేర్కొన్నారు. సత్యం, న్యాయాన్ని కాపాడటంలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని ముర్ము స్పష్టం చేశారు. ఈ మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతిని శుక్రవారం రాత్రి ప్రసంగించారు.

పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ముర్ము ప్రస్తావించారు. ఆ సమయంలో భారత సాయుధ దళాలు కచ్చితత్వంతో వ్యవహరించగల సామర్థ్యాన్ని ప్రదర్శించిందని ఆమె కొనియాడారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చేవారికి ఇది ఒక స్పష్టమైన, గట్టి సందేశమని అన్నారు. ఉగ్రవాదానికి ఆశ్రయమిచ్చే దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం దేశ ప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా మన రైతులకు ఎంతో మేలు చేస్తుందని రాష్ట్రపతి చెప్పారు. పాక్?, సరిహద్దు ఉగ్రవాదానికి పూర్తిగా స్వస్తి చెప్పేంతవరకు ఈ ఒప్పందం నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు. తన 16 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమిలో 80 శాతానికి, మొత్తం నీటి వినియోగంలో 93 శాతానికి సింధు నదీపైనే ఎక్కువగా ఆధారపడిన పాకిస్థాన్‌కు ఈ నిర్ణయం గట్టి దెబ్బ అని చెప్పవచ్చు.

**'వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి'**



వికసిత్ భారత్ లక్ష్యసాధన కోసం దేశప్రజలంతా పనిచేయాలని ముర్ము పిలుపునిచ్చారు. ఆమె సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. దేశంలో ఇప్పటికే 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేసినట్లు పేర్కొన్న రాష్ట్రపతి కొత్తగా మరో 3కోట్ల మందిని లక్షాధికారులను చేయాలనే లక్ష్యం దిశగా పయనిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే జరుగుతున్నాయని రాష్ట్రపతి గుర్తు చేశారు. దేశాన్ని నక్సల్ రహితంగా మార్చడం గొప్ప విజయంగా అభివర్ణించారు. పబ్లిక్ పరీక్షల్లో అవకతవకల నివారణకు పెద్దఎత్తున సంస్కరణలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మన విద్యార్థులే మన దేశ భవిష్యత్ నిర్మాతలని పేర్కొన్నారు. "మనం మన కలలను సాకారం చేసుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. భారత్‌ను అత్యుత్తమ దేశంగా తీర్చిదిద్దాలనే స్ఫూర్తితో పనిచేయాలి. అప్పుడే దేశ స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత చేకూరుతుంది. నిబద్ధత గల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభివృద్ధికి బాటలువేసే శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, వైద్యసేవల్లో ఉన్న డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, శ్రమించే కార్మికులు, రైతులు అలుపెరగని కృషితో జాతి నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. క్రీడాకారులు, శిల్పులు, కళాకారులు, మార్గనిర్దేశంచేసే మేధావులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, ప్రజా సంక్షేమం కోసం అంకితమైన ప్రజాప్రతినిధులు, న్యాయవ్యవస్థకు సంబంధించిన సిబ్బంది, అంకితభావంతో పనిచేసే సివిల్ సర్వెంట్లు, ఆర్థికవ్యవస్థకు తోడ్పడే చిన్నాపెద్దా పెట్టుబడిదారులు, సామాజిక సేవకులు, స్వచ్ఛతా అభియాన్‌లో ముందుండే కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు దేశప్రగతిలో కీలకపాత్ర పోషిస్తున్నారు" అని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. అలాగే, దేశంలో నక్సల్ ప్రభావం తగ్గడంపై ముర్ము ప్రస్తావించారు. "భారతదేశాన్ని నక్సల్ రహిత దేశంగా మార్చడం ఒక గొప్ప విజయం. ఒకప్పుడు నక్సలిజం బారిన పడిన ప్రాంతాల్లో నేడు ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతోంది" అని ఆమె తెలిపారు. "జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## దేశభక్తిని చాటుతూ భారీ ర్యాలీ..

**పురవీధులలో ర్యాలీ నిర్వహిస్తున్న, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది......**




**చాగలమర్రి , ఆగస్టు 14( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని చాగలమర్రిలో శుక్రవారం మండల అధికారులు వివిధ శాఖ అధికారులు సిబ్బంది, తిరంగ జెండా చేతపట్టి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గాంధీ సెంటర్ మీదుగా విద్యార్థిని విద్యార్థులచే జాతీయ సమైక్యతను గూర్చిన నినాదాలు చేస్తూ పురవీధులలోని గాంధీ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు దేశభక్తిని చాటుచూ ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా నిలబడి జాతీయ జెండా ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలని ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, తహసిల్దార్ ఫణీంద్రుడు, వివిధ శాఖ మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు తెలియజేశారు. ప్రతి కుటుంబం ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆరోగ్య,ఆశా కార్యకర్తలు రాజకీయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫుడ్ కోర్ట్ ప్రారంభం

**స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు అభినందనీయం**

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు**




**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ హ్యాంగ్‌అవుట్ ఫుడ్ కోర్ట్‌ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, భద్రాచలం సర్పంచ్ పుణెం కృష్ణ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫుడ్ కోర్ట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ.. స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ ఇటువంటి వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు. ఫుడ్ కోర్ట్ యాజమాన్య సభ్యులు మల్లేష్, రంజిత్, సత్యంలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ పుణెం కృష్ణ మాట్లాడుతూ.. భద్రాచలంలో అన్ని రకాల వంటకాలు ఒకే చోట లభించేలా ఆధునిక వసతులతో ఫుడ్ కోర్ట్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. స్థానిక ప్రజలతో పాటు పట్టణానికి వచ్చే సందర్శకులకు కూడా ఈ ఫుడ్ కోర్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ డీవీ శంకర్రావు, జీవీ రామిరెడ్డి, అడుసుమిల్లి జగదీష్, నక్క ప్రసాద్, చావా లక్ష్మీనారాయణ, అలీం ఖాన్, మోతుకూరి వీరయ్య, భీమవరపు వెంకటరెడ్డి, రత్నం రమాకాంత్, జితేష్, సాత్విక్, కీర్తన్, సుభాని, విజయవాడ జ్యువెలరీ చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి గౌరవనీయులు బి.సి. జనార్ధన్ రెడ్డి గారిని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు జిల్లా టీడీపీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై మంత్రి గారితో వారు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారుల దుస్థితి, మౌలిక వసతుల కొరత, తక్షణమే చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి మంత్రి గారికి వివరించారు. బద్వేలు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహకారం, నిధులు అందించాలని ఈ సందర్భంగా మంత్రి గారిని కోరారు. దీనిపై మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి గారు సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లాకు చెందిన పలువురు ముఖ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ యువతను తప్పుదోవ పట్టించేందుకు నా మాటలను వక్రీకరిస్తున్నారు

¿ˆs`T... $# s`D\ d +< s` +>– #ßd q
eT ˇ¿£ y «K«\qT d ´s q d +< s` +
æ¯£ +& k w MT& jÆ ¸ | # s`+
#ßjÆT& + | u ts` Æ | < q H «jÆTe¶
¨d ...dt? d s`«¿–+ Y +<^ łq e«¿£ +
#ßX s`T. Æq y «K«\qT Æ| ˛>– ‡+¿ +”,

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల టీడీపీ సభ్యత్వ బీమా

**- ఎమ్మెల్యే బీవీ**



ఎమ్మిగనూరు, ఆగస్ట్ 14(ప్రజా జ్యోతి ): మండలం పరిధిలోని బోడుబండ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త స్వర్గీయ వడ్డే నరసింహులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో, ఆయన భార్య శ్రీమతి వడ్డే నరసమ్మ కి రూ.5 లక్షల టీడీపీ సభ్యత్వ క్లెయిమ్‌కు సంబంధించిన క్రెడిట్ లెటర్‌ను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్తలు పార్టీకి వెన్నెముక అని, వారి కష్టసుఖాల్లో పార్టీ కుటుంబంలా తోడుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో టీడీపీ సభ్యత్వ బీమా ద్వారా అందుతున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. నరసింహులు గారి కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు."కార్యకర్తను కాపాడే పార్టీ... కార్యకర్త కుటుంబాన్ని ఆదుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ" అని ఎమ్మెల్యే బీవీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కె వెంకటేశులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం టిడిపితోనే సాధ్యం: దశిక రామమోహనరావు

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ నిర్మాణం**

**జగన్నాధపురంలో బస్ స్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన**



**ప్రజాజ్యోతి, పోడూరు, (జగన్నాధపురం), ఆగస్టు 14:** ప్రయాణించాలని వాహనం ఎక్కేందుకు రోడ్డు వద్దకు వస్తే నిలువ నీడ లేక వేసవిలో భానుడి తీవ్రతకు.. వర్షాకాలం తడుస్తూ వాహనం కోసం ఎదురుచూస్తూ ప్రయాణికులు పడుతూనే ఇబ్బందులు వర్ణనాతీతం. జగన్నాధపురం గ్రామం చిన్నదైనా ఆ గ్రామ ప్రజల మనసు ఉన్నతమని తెలుగుదేశం పార్టీ నాయకులు మరోసారి నిజం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఐకమత్యంతో మంచి చేయాలన్న తపన కలిగి ప్రయాణికులు వేచి ఉండేందుకు బస్టాండ్ (మంచి) పనికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్, జగన్నాధపురం శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ దశిక రామమోహనరావు మాట్లాడుతూ టిడిపి నాయకుల మంచి పనికి శ్రీకారం తిట్టడం అభినందనీయమన్నారు. టిడిపి గ్రామ అధ్యక్షుడు గుడాల సూర్యనారాయణ (సూరి పండు), టిడిపి నాయకులు జుత్తిగ వెంకటేశ్వరరావు తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కర్ణాటక జల్లచౌర్యం



**ఆదోని, ఆగస్ట్ 13(ప్రజాజ్యోతి):** ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతం తుంగభద్ర దిగువకాలువ 155 కిలోమీటర్లు దగ్గర కాలుకు ఇసుక బస్తాలు వేసిన కర్ణాటక రైతులు. ఆంధ్రకు వచ్చే నీళ్ళను ఆడుకుంటున్న కర్ణాటక రైతులు,చోద్యం చూస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారులకు సమాచారం ఇచ్చిన ఆంధ్ర రైతులు జలచౌర్య అడ్డుకుంటారా వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందిని ఆంధ్ర రైతులు వాపోతున్నారు.

## అనంతగిరి మండల భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడిగాబాడంమధుసూదన్.



**అనంతగిరి మండలం. ఆగస్టు 14. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరిమండలం. భారతీయ జనతా పార్టీమండల యువ మోర్చా అధ్యక్షుడిగా బాడం మధు సూదన్ నియమితుల య్యారు. బి.జె.పి జిల్లా ఇన్చార్జి గంగయ్య ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బాడం మధుసూదన్ మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని చెప్పారు. నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## కంబదూరు మండలంలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..

**కంబదూరు ఆగస్టు 14:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** 2026 - 2027 విద్యా సంవత్సరం లో , కంబదూరు మండల వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ ల స్థానం లో అకడమిక్ ఇన్స్ట్రక్టర్ కింద పనిచేయడానికి ఆసక్తి కలిగిన నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఎం ఈ ఓ ఉమాపతి శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ నియామకాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.ఆయన తెలిపిన మేరకు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ ల వివరాలు ఇలా. ఎస్ జి టి లు - 6 , స్కూల్ అసిస్టెంట్లు -4 ఉండగా ,అందులో ఒకటి సోషల్, ఇంకొకటి ఫిజికల్ సైన్స్ మరొకటి మ్యాథ్స్ ( ఉర్దూ మీడియం ), ఒకటి బయోలాజికల్ సైన్స్ ( ఉర్దూ మీడియం) నకు బోధించే సామర్థ్యం కలిగిన అభ్యర్థులు, తమ తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల అనగా ఆగష్టు 19న సాయంత్రం 5 గంటల లోగా సమర్పించుకోవాలని ఆయన వెల్లడించిన ప్రకటనలో పేర్కొన్నారు. స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు.ఒకవేళ స్థానికులు లేకపోతే ఇతర మండలాల వారికి అవకాశం కల్పిస్తామని ఆయన తెలియజేశారు.

## తిమ్మాపురం లో విషాదం

**- అధికారిక లాంఛనాలతో జవాన్ గిరికి అంతిమ వీడ్కోలు**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :**ఆమదాలవలస మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జవాన్ ఏం.వి. ఎన్ గిరి హిమాచల్ ప్రదేశ్ లో గుండెపోటుతో మృతి చెందారు. ఈయన గత 22 సంవత్సరాలుగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ లో డిఫెన్స్ కు సంబంధించిన విధుల్లో సేవలందిస్తున్నారు. పోస్టుమార్టం తదితర అధికారిక ప్రక్రియలు పూర్తి అయిన అనంతరం జవాన్ గిరి మృతదేహాన్ని స్వగ్రామమైన తిమ్మాపురం గ్రామానికి చేర్చారు. దీంతో తిమ్మాపురం గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. గిరికి భార్య హేమలత తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద ఆకస్మిక మృతితో ఆ కుటుంబం దుఃఖ శోకంలో మునిగిపోయారు.శుక్రవారం నాడు గిరి భౌతికాయానికి అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. త్రివర్ణ పతాకంతో కప్పిన భౌతికాయంపై పోలీస్ అధికారులు నివాళులు అర్పించి గౌరవ వందనం సమర్పించారు. అంత్యక్రియల్లో శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్, ఆమదాలవలస ఎమ్మార్వో పాల్గొన్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన టిడిపి మండల అధ్యక్షుడు కాసిం వలి



**నందవరం, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** మాచాపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన 'వనం--మనం' కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ ఆవరణ, బీసీ, ఎస్సీ కాలనీల్లో మొక్కలు నాటారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ స్కూల్ బ్యాగులను టీడీపీ మండల అధ్యక్షుడు కాసిం వలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటం ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలుస్తుందని పేద విద్యార్థులకు తల్లికి వందనం, స్కూల్ బ్యాగులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు విద్యార్థులకు కుటుంబ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు బడే షావలి, విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లీబిడ్డల ఆరోగ్య భద్రతకు 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్' అంబులెన్స్ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు, ఆగస్ట్ 13(ప్రజా జ్యోతి ):**స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు మరియు నవజాత శిశువులకు అత్యవసర సమయాల్లో సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందించడంలో తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలు, ప్రసవం అనంతరం తల్లులు, శిశువులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆసుపత్రికి చేరుకునేందుకు ఈ సేవలు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో కీలకమైన మద్దతుగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సభ్యులు, టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా' ర్యాలీతో మార్మోగిన నెల్లిపాక

ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రదర్శన

దేశభక్తి నినాదాలతో హోరెత్తిన వీధులు

**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కె. నాగుల్ మీరా ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### దేశభక్తి నినాదాలతో హోరెత్తిన ర్యాలీ

కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ నెల్లిపాక గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది. విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని "మువ్వన్నెల జెండా మన జాతి గౌరవం","ఎగసిపడే మన తిరంగా--దేశం యొక్క ప్రాణంగా", "శాంతి, త్యాగాల ప్రతీక--మన జాతీయ పతాక", "ఊరూవాడా జెండా ఎగరేద్దాం--వందేమాతరం నినాదం మార్మోగిద్దాం" అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో జాతీయ జెండా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

### విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తి

జాతీయ జెండా గౌరవాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలనే సందేశంతో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి భావాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు లాడే శ్రీనివాసరావు, సివిక్స్ అధ్యాపకులు తుర్రం జనార్ధన్, తెలుగు అధ్యాపకులు కట్టా వెంకటరమణ, బోటనీ అధ్యాపకులు యడ్ల రూప, అర్థశాస్త్ర అధ్యాపకులు పేరాల కళ్యాణి, కెమిస్ట్రీ అధ్యాపకులు ఊకె దుర్గాదేవి, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




నెల్లిపాకలో 'హర్ ఘర్ కా తిరంగా' ర్యాలీ
జాతీయ జెండాతో గ్రామం అంతా తిరిగిన కళాశాల విద్యార్థులు

## బద్వేల్ అర్బన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా యు.వై. జయరాములు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా యు.వై. జయరాములు గారు శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. వైఎస్ఆర్ కడప జిల్లా కొండాపురం పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చిన ఆయన, ఈరోజు స్టేషన్‌లో రిపోర్ట్ చేసి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ గారు మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించి, బద్వేల్ పట్టణ ప్రజల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. బాధ్యతలు చేపట్టిన జయరాములు గారికి పోలీస్ సిబ్బంది, పలువురు స్థానిక ప్రముఖులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి కార్యకర్త ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి: బీజేపీ మండల అధ్యక్షుడు చిట్టా మధు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ మహోత్సవ్, 'హర్ ఘర్ తిరంగా' ఇంటింటికీ జెండా కార్యక్రమంలో భాగంగా ప్రతి బీజేపీ కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు చిట్టా మధు పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం గొల్లప్రోలు బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టా మధు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని రగిలించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఆదేశాల మేరకు 'ఇంటింటికీ జెండా - ఇంటి పైన జెండా' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గొల్లప్రోలు పరిధిలో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల స్మరణతో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ ఇన్‌చార్జ్ బుర్రి మురళీధరరావు, జిల్లా నాయకులు కర్రి సత్యనారాయణ, పడాల శ్రీను, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పెద్దిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శులు చీపూరి భాస్కరరావు, ఆదుమళ్ళ కళ్యాణ్, ఉపాధ్యక్షులు బోడకుర్తి వెంకటరమణ, మేడసాని కామరాజు, ఓబీసీ నాయకులు కోశెట్టి ఆడవిరాజు, వియ్యపు రాములు, తంగెళ్ళ బాబురావు, గారాపాటి సత్తిబాబు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల శ్రేయస్ కోసం బస్ షెల్టర్లు ఏర్పాటు

చెన్నూరులో బస్సు సెంటర్ ను మహిళచే ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నూరు, , ఆగస్టు,14,** చెన్నూరు కొత్త రోడ్డులో బస్సుల కోసం వేచి ఉండకూడదన్న ఉద్దేశంతో మహిళల శ్రేయస్ కోసం రహదారి ఇరువైపులా బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని కమలాపురం శాసనసభ్యులు పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి పేర్కొన్నారు, కడప కర్నూల్ జాతీయ రహదారి లోని చెన్నూరు కొత్త రోడ్డులో గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్లను ప్రారంభ కార్యక్రమానికి హాజర య్యారు, బస్సు షెల్టర్ ను బిజెపి జిల్లా మహిళా నాయకురాలు పెదబల్లె సరోజమ్మ చేత ప్రారంభించారు, ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి ఉన్నారు, సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, మహిళలను అన్ని రంగాల్లో ముందుకెళ్లేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టుతున్నదని చెప్పారు, చెన్నూరులో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం వల్ల శుభ పరిమాణమన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధికారులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి మల్లికార్జున్ రెడ్డి తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి షబ్బీర్ హుస్సేన్ ఆకుల ప్రసాద్ బాబు బిజెపి జనసేన నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

## మై టీడీపీ యాప్‌లో బాచినేని శ్రీకాంత్‌కు రాష్ట్ర స్థాయి గుర్తింపు

51 వేల పాయింట్లతో రాష్ట్రంలో 60వ ర్యాంకు
రంపచోడవరం నియోజకవర్గంలో ప్రథమ స్థానం
ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి చేతుల మీదుగా ఘన సన్మానం



మై టీడీపీ యాప్‌లో ప్రతిభకు గుర్తింపు
51 వేల పాయింట్లతో రాష్ట్రంలో 60వ ర్యాంకు, నియోజకవర్గంలో మొదటి స్థానం సాధించిన బాచినేని శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి.
లక్ష్మీపురం గ్రామం, ఎటపాక మండలం, రంపచోడవరం నియోజకవర్గం, పోలవరం జిల్లా.

**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'మై టీడీపీ' యాప్‌లో ఎటపాక మండలానికి చెందిన పార్టీ కార్యకర్త బాచినేని శ్రీకాంత్ రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి గుర్తింపు పొందారు. లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం పర్యటించిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆయనను ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని వాటిని 'మై టీడీపీ' యాప్‌లో నమోదు చేయడం ద్వారా బాచినేని శ్రీకాంత్ ఏకంగా 51 వేల పాయింట్లు సాధించారు. దీంతో రంపచోడవరం నియోజక వర్గంలో ప్రథమ స్థానాన్ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 60వ ర్యాంకును సాధించారు. ఈ ఘనతతో పార్టీ శ్రేణుల్లో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని అన్నారు. కార్యకర్తల అంకితభావం, కష్టానికి తగిన గుర్తింపు లభించేలా పార్టీ కార్యక్రమాల్లో సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. బాచినేని శ్రీకాంత్ సాధించిన రాష్ట్ర స్థాయి ర్యాంకు నియోజకవర్గంలోని యువతకు, పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కొనియాడారు. భవిష్యత్తులో కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మై టీడీపీ యాప్‌లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించిన బాచినేని శ్రీకాంత్‌ను స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రివర్ణ శోభతో స్వాతంత్ర్య వేడుకల వేదిక

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ వినోద్‌కుమార్

**బాపట్ల, ఆగస్టు 14 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వేదికైన బాపట్ల పోలీస్ కవాతు మైదానాన్ని ఆకర్షణీయంగా ముస్తాబు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కవాతు మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. వేడుకల ప్రాంగణం త్రివర్ణ పతాకాలతో కళకళలాడేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. బాపట్ల జిల్లా చరిత్రలో స్వాతంత్ర్య వేడుకలు చిరస్మరణీయంగా నిలిచేలా ఏర్పాట్లలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వేదిక, కవాతు ప్రాంగణం, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, అతిథులు, ప్రజలు కూర్చునే ప్రాంతాలను పరిశీలించిన ఆయన అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వేడుకలు నిర్ణీత సమయపాలనతో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న వివిధ స్టాల్స్‌ను కూడా పరిశీలించి, వాటి నిర్వహణకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, బాపట్ల ఆర్డీవో హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మినర్వా విద్యాసంస్థల ఆధ్వర్యంలో మినర్వా ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (ఆగష్టు 14)** దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణను చాటుతూ విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. "దేశం కోసం సమాజం కోసం" అనే సందేశంతో నినాదాలు చేస్తూ ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించారు. మినర్వా ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణతో ర్యాలీని ముందుండి నడిపించారు. విద్యార్థుల భాగస్వామ్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మినర్వా డైరెక్టర్ ఆర్ బి చౌదరి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ యువత దేశాభివృద్ధిలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ హరి జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఆనంద్ జోష్ కుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ హరిబాబు, ఎన్‌సీసీ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ కుమార్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రావణ తొలి శుక్రవారం...సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలోని అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలి శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోర్చనలతో మధ్య సంతోషి మాతకు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు చేపట్టారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వాసం. పూజా కార్యక్రమాల్లో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## కవాతులో సత్తా చాటిన పోలీస్ దళాలు

స్వాతంత్ర్య వేడుకలకు పకడ్బందీ భద్రత..

ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలు

**బాపట్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు బాపట్ల పోలీస్ దళాలు సర్వసన్నద్ధమయ్యాయి. జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన కవాతు రిహార్సల్‌లో పోలీస్ దళాలు క్రమశిక్షణ, సమన్వయంతో ఆకట్టుకునే ప్రదర్శన ఇచ్చాయి. రిహార్సల్‌ను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఏఆర్ డీఎస్పీ పి.కృష్ణంరాజు పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించగా, ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరిశీలన వాహనంలో పెరేడ్‌ను వీక్షించి కవాతులో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మరింత క్రమశిక్షణతో, సమన్వయంతో కవాతు నిర్వహించి ఆకట్టుకునే ప్రదర్శన ఇవ్వాలని సూచించారు. పోలీస్ జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. శకటాలు క్రమపద్ధతిలో సాగేలా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేడుకలను తిలకించేందుకు వచ్చే ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అతిథులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పెరేడ్ మైదానం, పరిసర ప్రాంతాల్లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.సుధాకర్, ఏఆర్ డీఎస్పీ పి.కృష్ణంరాజు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, ఆర్ఐలు షేక్ మౌలుద్దీన్, ప్రదీప్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి హుండీ ఆదాయం 1కోటి 23 లక్షలు



**కౌతాళం ఆగస్టు 14 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి ఆలయం నందు శుక్రవారం రోజున హుండీ లెక్కించారు. అందులో 1,23,74,553/- రూపాయలు బంగారం: 26గ్రాముల 200 మిల్లి గ్రాములు, వెండి: 11 కేజీలు 290 గ్రాములు వచ్చిందని వారు తెలిపారు. 2026 శ్రావణ మాసం ఉత్సవాల సందర్భముగా శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె.వాణి ఆధ్వర్యంలో మరియు పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి బి.సుధాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ ఎండోమెంట్స్ ఆఫీసర్,కర్నూల్, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది, ఇండియన్ బ్యాంక్, ఆదోని సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంబ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.

## బద్వేల్ రూరల్ ఎస్ఐగా టి.వి.ఎన్. చిరంజీవి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) గా సేవలందించిన టి.వి.ఎన్. చిరంజీవి బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.గతంలో బద్వేల్ అర్బన్ ఎస్ఐగా పనిచేసిన కాలంలో చిరంజీవి శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ.. రూరల్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూస్తానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు తోటి పోలీస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు లేక అంబులెన్స్ కూడా రావడం కష్టం.. దోమల బెడదతో ప్రజల ఇబ్బందులు



**కూనవరం ఆగస్టు 14, ప్రజా జ్యోతి** చూచిరేవులగూడెం పంచాయతీ పరిధిలోని ఎస్టి బజార్--2లో వర్షాకాలం వచ్చిందంటే గిరిజనుల కష్టాలు మరింత పెరుగుతున్నాయి. సరైన రహదారి లేకపోవడంతో వర్షం పడిన ప్రతిసారీ రోడ్డు మొత్తం బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో అరకొరగా గ్రావెల్ పోసి పంచాయతీ అధికారులు చేతులు దులుపుకున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ కూడా బజార్‌లోకి రావడానికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. మెయిన్ రోడ్డు నుంచి వర్షపు నీరు బజార్‌లోకి వచ్చి నిలిచిపోవడంతో మురుగు, దోమల బెడద తీవ్రంగా ఉందని గిరిజనులు వాపోతున్నారు.ఏళ్లుగా రహదారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఎస్టి బజార్--2కు పక్కా రహదారి నిర్మించడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పామిడి లో జోరుగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈరోజు గుంతకల్లు శాసన సభ్యులు . గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 6,7 వార్డులలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జోరుగా నిర్వహించారు.. ఈసందర్భంగా టీడీపీ నాయకులు వార్డులలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచిని వివరించారు.. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీ లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జింకల సంజీవ,కరూరు శివ శంకర్, కాసిం పీరా. మోదిన్. గడ్డం శిక్షావలి. జాఫర్ సాదిక్, రఫీ.చల్లా రామకృష్ణ, కరూరు హరికృష్ణ,చీమల రాము. కలందర్.నారాయణమూర్తి. నాగేంద్ర రావు.నిరంజన్. టపాల్. దుర్గాప్రసాద్. తదితరులు పాల్గొన్నారు...

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే శిరీషాదేవి అండ

**పార్టీ కార్యకర్తల కుటుంబాలకు నేనున్నా" --- మిర్యాల శిరీషాదేవి**



**కూనవరం: ఆగస్టు 14, ప్రజా జ్యోతి** మండలంలోని టేగుబాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త జలమంతుల శ్రీను (35) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవి పరామర్శించి ఆర్థిక భరోసా కల్పించారు.శ్రీను మృతి విషయాన్ని కూనవరం మండల టీడీపీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నిన్న స్వయంగా టేగుబాక గ్రామానికి వెళ్లి శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు. శ్రీను ఇద్దరు పిల్లల భవిష్యత్తుకు పార్టీ తరపున అండగా ఉంటామని, ఆ కుటుంబాన్ని ఎప్పటికీ ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్త మరణం పట్ల ఆమె ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు."కార్యకర్తలు పార్టీకి వెన్నెముక. వారి కుటుంబాలకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నాననే భరోసా కల్పిస్తాం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవిని కూటమి నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో పచ్చదనం

### వివేకానంద కాలనీలో పచ్చదనానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బాటలు







**బాపట్ల, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పచ్చదనంతో ముడిపెడుతూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వాతంత్ర్య దినోత్సవం 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద కాలనీ సచివాలయం సమీపంలో మొక్కలు నాటి, కాలనీలోని పార్కును పరిశీలించారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణంతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా పరిసరాలను తీర్చిదిద్దాలన్నదే కార్యక్రమం ఉద్దేశంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.మొక్కలు నాటిన అనంతరం పార్కులోని వసతులను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలు సేదతీరేందుకు అనువుగా పార్కును మరింత సుందరంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్కు అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం వేడుకలకే పరిమితం కాకూడదన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై కూడా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పచ్చని వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడుతుందని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమం లో బాపట్ల ఆర్డీవో హరికుమార్, మున్సిపల్ కమిషనర్ హాసిని, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**కమ్యూనిటీ హాళ్లకు స్థలాలు కేటాయించాలి**
**ఎమ్మెల్యే శిరీషాదేవికి ఐక్యవేదిక వినతి**
**ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం**
**త్వరలోనే పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే హామీ**



ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి వినతిపత్రం అందజేస్తున్న జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక ప్రతినిధులు

**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**ఆదివాసీ క్రైస్తవ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా కృషి చేస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హామీ ఇచ్చారు. శుక్రవారం ఎటపాక మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యేను లక్ష్మీపురంలో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర, నియోజకవర్గ, గ్రామస్థాయిల్లో ఆదివాసీ పాస్టర్లు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఐక్యవేదిక కార్యకలాపాలు, ప్రార్థనా సమావేశాల నిమిత్తం రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంతో పాటు ఎటపాక మండలం లక్ష్మీపురంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పాస్టర్ల వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. దైవజనులు, పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య ఇప్పటికే ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చారని గుర్తుచేశారు. కమ్యూనిటీ హాళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వానికి ఇప్పటికే అధికారికంగా ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. త్వరలోనే స్థల కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూల స్పందనపై ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు కె. నిరీక్షణరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. దైవ ప్రసాద్, జాతీయ ముఖ్య సలహాదారు ఉయిక పీటర్ సింగయ్య, నాయకులు ఇర్ప యేసుబాబు, జలకం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా కవులూరు రహదారులు...!!

**రోడ్ల పై గుంతలు...!!!**
**ఇబ్బంది పడుతున్న వాహనదారులు,గ్రామ ప్రజలు...!!!**
**ఎమ్మెల్యే గారు రోడ్లు మరమ్మత్తులు చేపించి మాకు మోక్షం కల్పించండి...!!!**




**జి.కొండూరు :( ఆగస్టు 14,ప్రజా జ్యోతి బ్యూరో** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామం రోడ్లు అస్తవస్తంగా తయారయ్యాయి. వర్షం పడిందంటే రోడ్లంతా గుంతలతో నిండి, వాటర్ నిల్వ ఉండి, ఆ గుంతల వల్ల పలు వాహనదారులకు అనేకమార్లు యాక్సిడెంట్లు అయిన సంఘటనలు లేకపోలేదని కవులూరు గ్రామ ప్రజలు,పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పై పలుమార్లు రాజకీయ నాయకులకు... సంబంధించిన అధికారులకు తెలిపినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని, ఓట్లప్పుడు మాత్రం మా పార్టీకి ఓటు... వేయండి..! మా పార్టీకి ఓటేయండి...!! అంటూ రాజకీయ నాయకులు వస్తారు కానీ,ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు కనుమరుగైపోతున్నారని కనీసం పట్టించుకోకుండా రోడ్లను మరమత్తులు చేసే కార్యక్రమం కూడా చేయడం లేదని,పలువురు గ్రామ ప్రజలు వాహనదారులు తెలుపుతున్నారు. ఈ రోడ్డు మార్గంలో నిత్యం అనేక మంది రైతులు,గ్రామ ప్రజలు,వాహనదారులు,స్కూల్ బస్సు లు ఇలా కవులూరు నుంచి కొండపల్లి వరకు రవాణాలు చేస్తూ ఉంటారని, రోడ్లు ఇలా తయారవుతే.... కనీసం పట్టించుకునే నాథుడే లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ చొరవ తీసుకొని అస్తవస్తంగా అయినా రోడ్లను సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసి రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టాలని కవులూరు గ్రామ ప్రజలు రైతులు వాహనదారులు కోరుతున్నారు.

## డోన్ శ్రీనివాసనగర్ పార్క్ స్కూలు, సమీపానమాట నిలబెట్టుకున్న కోట్ల,





**డోన్ ( ప్రజా జ్యోతి )ఆగస్టు 14,** నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందు శ్రీనివాస్ నగర్ 32వ వార్డులో పార్క్ స్కూలు సమీపంలో కాలనీ వాసులకు డోన్ ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఎలక్షన్ల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఆ ఏరియాలో కరెంటు పోల్స్ లేక 10 సంవత్సరముల నుండి చాలా ఇబ్బందులు పడుతున్నామని, పాములు విష పురుగులు ఎక్కువగా తిరుగుతుంటాయని, ఇక్కడ పెద్ద మురికి కాలువ ఉందని కాలనీవాసులు, పార్కస్కూలు యజమాన్యం, కంప్లైంట్ చెయ్యగా ,32 వ వార్డు ఇన్చార్జిలు ధనంజయ, రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సహకారంతో కరెంటు పోల్స్ వేసి కాలనీలో వీధి స్తంభాలు లైట్లు,శుక్రవారం వెలిగించారు, అందుకు కాలనీవాసులు ,పార్క్ స్కూల్ యాజమాన్యం కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యేసుజాతమ్మకు, ధన్యవాదములు తెలుపుకున్నారు, అంతేకాకుండా పాత ఆర్డిఓ ఆఫీస్,చర్చికి మధ్య ఉన్న కాలనీవాసులు, డ్రైనేజీ కాలువలులేక,రోడ్డు నడి సెంటర్లో కాలువ పెట్టడం వల్ల బైకులకు, స్కూలు ఆటోలకు చాలా ఇబ్బందికరంగా మారిందని తొందరలోనే డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్డు వేయాలని కాలినివాసులు ఎమ్మెల్యేకి, వార్డు ఇన్చార్జి లకు విజ్ఞప్తి చేశారు, గతంలో ఎమ్మెల్యే , మున్సిపాలిటీ కమిషనర్,కాలనీకి వచ్చినప్పుడు మా వీధులుచూసి తొందర్లో సిసి రోడ్లు, సైడు కాలువలు వేస్తామని మాట ఇచ్చారు, మా ఇబ్బంది గమనించి త్వరలో పనులు ప్రారంభం చేయాలని,విజ్ఞప్తి చేశారు శ్రీనివాసనగర్ కాలనీవాసులుతెలిపారు,

# బాపట్ల అభివృద్ధిపై స్పష్టత ఇవ్వండి

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన
వైఎస్సార్‌సీపీ నాయకులు




**బాపట్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టత ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులు, ప్రస్తుతం వాటి పురోగతిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.బాపట్ల జిల్లా ఏర్పాటు, మెడికల్ కాలేజీ సాధనతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, బ్రిడ్జిలు, సచివాలయాలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కరోనా సమయంలోనూ అభివృద్ధి పనులు కొనసాగించామని, వాటిలో అనేక పనులకు అప్పటి ఎమ్మెల్యే కోన రఘుపతి కృషి ఉందన్నారు.సూర్యలంకను అంతర్జాతీయ స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు గతంలో సుమారు రూ.98 కోట్లతో స్పెక్టక్యులర్ సూర్యలంక ప్రతిపాదనలు రూపొందించామని పేర్కొన్నారు. బాపట్ల సూర్యలంక ప్రాంతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు, మరుప్రోలు వారి పాలెం, పాండురంగాపురం వాడరేవు, అనుసంధాన రహదారి, పలు బ్రిడ్జిల ప్రతిపాదనలు ఏ దశలో ఉన్నాయో ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. అదేవిధంగా సూర్యలంక పరిసరాల్లో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనల పై గతంలో చర్చలు జరిగాయని గుర్తుచేస్తూ, ప్రస్తుతం చిన్నగంజాం వైపు ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన తెరపైకి రావడానికి కారణాలను ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. బాపట్లకు దూరంగా వెళ్లే నిర్ణయాల కంటే స్థానిక ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.బాపట్ల ఏరియా ఆసుపత్రిని జిల్లా స్థాయి వైద్యసంస్థగా బలోపేతం చేయడంతో పాటు మెడికల్ కాలేజీ నిర్మాణ పురోగతిపై కూడా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. మెడికల్ కాలేజీ పరిస్థితి ఏమిటి ఎయిర్‌పోర్ట్ ఎక్కడ, బాపట్ల అభివృద్ధి ఎటు, అనే ప్రశ్నలకు పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా బాపట్ల అభివృద్ధి కోసం అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు రావాలని, పెండింగ్ ప్రాజెక్టులపై కార్యాచరణ ప్రకటించి పనులను వేగవంతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా పోలింగ్ బూత్ విభాగ ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి ఇనగలూరి మాల్యాద్రి, మాజీ ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి చెరుకూరి కిరణ్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఆడే చందు, పిన్నిబోయిన ప్రసాద్, కటికల యెహోషువ, జిల్లా యువజన విభాగ కార్యదర్శి మల్లెల పవన్, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు గోపీనాథ్, మండల యువజన విభాగ కార్యదర్శి పులుగు నాగరాజురెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారావు, మర్రి కృష్ణ, పోలూరు వెంకన్న, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వతంత్ర్యం 80 వసంతాలు





స్వాతంత్ర్య కాంక్ష నుంచి సమగ్ర అభివృద్ధి వైపు భారత ప్రస్థానం

రచయిత : డా. ఎం. వి. కాళేశ్వరరావు
స్కూల్ అసిస్టెంట్ (సోషల్) జడ్.పి.హెచ్.ఎస్., మర్రిగూడెం

**కూనవరం (మం.), పోలవరం (జిల్లా)** భారతదేశం స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాల మైలురాయిని చేరుకుంటున్న సందర్భంగా, ఇది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు---స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, గత ఎనిమిది దశాబ్దాల భారత ప్రస్థానాన్ని సమీక్షించుకుని, భవిష్యత్ భారతాన్ని నిర్మించాల్సిన బాధ్యతను గుర్తుచేసుకునే సందర్భం. 1947 ఆగస్టు 15న స్వేచ్ఛా భారతం ఆవిర్భవించినప్పటి నుంచి దేశం ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది.

**స్వాతంత్ర్య కాంక్ష రగిల్చిన అంశాలు**

భారతదేశంలో స్వాతంత్ర్య కాంక్ష ఒక్కరోజులో పుట్టలేదు. విదేశీ పాలనలో ఎదురైన రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిణామాలు క్రమంగా ప్రజల్లో స్వేచ్ఛా భావాలను పెంపొందించాయి. స్థానిక రాజ్యాలపై జోక్యం, అధిక పన్నులు, రైతులపై ఆర్థిక భారాలు, దేశీయ పరిశ్రమల క్షీణత, సంప్రదాయ వృత్తుల దెబ్బతినడం వంటి పరిణామాలు ప్రజల్లో అసంతృప్తిని పెంచాయి.అదే సమయంలో పాశ్చాత్య విద్య, ముద్రణా మాధ్యమాల విస్తరణ, పత్రికలు, సామాజిక సంస్కరణ ఉద్యమాలు ప్రజల్లో కొత్త ఆలోచనలకు దారితీశాయి. స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, హక్కులు వంటి భావనలు భారతీయ సమాజంలో బలపడటంతో జాతీయ చైతన్యం విస్తరించింది.

**భారత్‌లో స్థావరాల కోసం యూరోపియన్ దేశాల పోటీ**

భారతదేశం అపారమైన సహజ వనరులు, విస్తారమైన మార్కెట్, విలువైన వస్తువులు, సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు తదితర సంపదకు ప్రసిద్ధి చెందింది. అందువల్ల పోర్చుగీసు, డచ్, బ్రిటిష్, ఫ్రెంచ్ వంటి యూరోపియన్ శక్తులు భారతదేశంలో వాణిజ్య స్థావరాలను ఏర్పాటు చేసేందుకు పోటీపడ్డాయి.వాణిజ్యం పేరుతో ప్రారంభమైన ఈ పోటీ క్రమంగా రాజకీయ ఆధిపత్య పోరుగా మారింది. ముఖ్యంగా ఈస్ట్ ఇండియా కంపెనీ సైనిక, రాజకీయ వ్యూహాలను ఉపయోగించి తన ప్రభావాన్ని విస్తరించింది. భారతీయ రాజ్యాల మధ్య ఉన్న విభేదాలను ఉపయోగించుకోవడం ద్వారా బ్రిటిష్ వారు తమ అధికారాన్ని క్రమంగా బలపరిచారు.

**సంపద దోపిడీ -- ఆధిపత్యం**

వలస పాలనలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమైంది. ముడి పదార్థాలను భారతదేశం నుంచి తీసుకెళ్లి, తయారైన వస్తువులను తిరిగి భారత మార్కెట్లలో విక్రయించే విధానం దేశీయ ఉత్పత్తి వ్యవస్థకు నష్టం కలిగించింది.భారతీయ రైతులు, చేతివృత్తిదారులు, చిన్న ఉత్పత్తిదారులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అధిక పన్నులు, వాణిజ్య విధానాలు, భూవ్యవస్థలో మార్పులు ప్రజల జీవితాలను ప్రభావితం చేశాయి. ఈ ఆర్థిక దోపిడీపై విమర్శలు జాతీయోద్యమానికి బలమైన పునాది వేశాయి.

**రాజకీయ సంస్థల ఆవిర్భావం**

జాతీయ చైతన్యం పెరుగుతున్న సమయంలో రాజకీయ సంస్థలు ఏర్పడటం భారత స్వాతంత్ర్యోద్యమానికి కొత్త దిశను ఇచ్చింది. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడటం ఒక కీలక మలుపు.మొదటి దశలో రాజ్యాంగబద్ధమైన మార్గాల ద్వారా సంస్కరణలు, భారతీయుల రాజకీయ భాగస్వామ్యం, పరిపాలనలో అవకాశాల కోసం నాయకులు పోరాడారు. అనంతరం జాతీయోద్యమం మరింత విస్తృతమై ప్రజల భాగస్వామ్యంతో స్వరాజ్య సాధన లక్ష్యంగా ముందుకు సాగింది.

**తిరుగుబాట్లు -- ప్రతిఘటన**

వలస పాలనకు వ్యతిరేకంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో అనేక తిరుగుబాట్లు, ప్రజా ఉద్యమాలు జరిగాయి. 1857 తిరుగుబాటు భారత చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. సిపాయిలతో పాటు అనేక ప్రాంతాల్లో రాజులు, రైతులు, సామాన్య ప్రజలు కూడా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రతిఘటించారు.తరువాతి కాలంలో గిరిజన, రైతాంగ ఉద్యమాలు కూడా వలస పాలనకు వ్యతిరేకంగా తమ స్వరాన్ని వినిపించాయి. ఈ ప్రతిఘటనలు భారత ప్రజల్లో స్వేచ్ఛా భావాన్ని మరింత బలపరిచాయి.

**స్వాతంత్ర్య పోరాటం**

ఇరవయ్యవ శతాబ్దంలో భారత స్వాతంత్ర్యోద్యమం ప్రజా ఉద్యమంగా మారింది. మహాత్మా గాంధీ నాయకత్వంలో సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి పోరాటాలు దేశవ్యాప్తంగా ప్రజలను ఏకం చేశాయి.అహింస, సత్యాగ్రహం వంటి మార్గాలతో పాటు విప్లవకారులు, సాయుధ పోరాటకారులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళలు, గిరిజనులు---తమ తమ మార్గాల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి తమ వంతు పాత్ర పోషించారు.అనేకమంది జైళ్లకు వెళ్లారు. మరెందరో తమ జీవితాలను త్యాగం చేశారు. చివరకు దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది.

**స్వాతంత్ర్యం అనంతరం అభివృద్ధి ప్రస్తుత స్థితి**

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతదేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న దేశం. పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, ఆహార కొరత, మౌలిక వసతుల లోపం వంటి సమస్యలు తీవ్రమైనవిగా ఉండేవి.అయితే ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచడం, రాజ్యాంగ పరిపాలనను కొనసాగించడం, విద్యా-వైద్య రంగాల విస్తరణ, వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి వంటి అనేక చర్యల ద్వారా దేశం ముందుకు సాగింది.హరిత విప్లవం ఆహార ఉత్పత్తిని పెంచింది. అంతరిక్ష పరిశోధన, అణుశక్తి, సమాచార సాంకేతికత, డిజిటల్ సేవలు, ఔషధ పరిశ్రమ, మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో భారత్ తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోంది.అయితే అభివృద్ధితో పాటు అసమానతలు, నిరుద్యోగం, పర్యావరణ పరిరక్షణ, పట్టణ-గ్రామీణ అంతరాలు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు వంటి సమస్యలను కూడా సమర్థవంతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి కాదు; ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం, సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి.

**యువత స్ఫూర్తి -- దేశ భవిష్యత్తు**



భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. నేటి యువతకు అపారమైన విద్యా అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచంతో అనుసంధానం అందుబాటులో ఉన్నాయి. ఈ అవకాశాలను దేశ నిర్మాణానికి ఉపయోగించుకోవాలి. యువతలో దేశభక్తి, శాస్త్రీయ దృక్పథం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, రాజ్యాంగ విలువల పట్ల గౌరవం పెంపొందాలి. సోషల్ మీడియా వినియోగాన్ని బాధ్యతాయుతంగా చేపట్టి, తప్పుడు సమాచారానికి దూరంగా ఉండాలి. విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉపాధి కోరేవారిగానే కాకుండా ఉపాధి కల్పించేవారిగా ఎదగాలి.పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలు, సామాజిక సేవ, ప్రజాస్వామ్య భాగస్వామ్యం వంటి రంగాల్లో యువత చురుకైన పాత్ర పోషిస్తే భారతదేశం మరింత బలమైన దేశంగా ఎదగగలదు.

**ముగింపు**

భారత స్వాతంత్ర్యానికి 80 వసంతాలు అనేది చరిత్రను గుర్తుచేసుకునే సందర్భం మాత్రమే కాదు---భవిష్యత్తు కోసం సంకల్పం తీసుకునే సమయం. స్వాతంత్ర్య సమరయోధులు మనకు అందించిన స్వేచ్ఛను కాపాడుకోవడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం, దేశ సమైక్యతను బలోపేతం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత.వలస పాలన నుంచి స్వతంత్ర దేశంగా, అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి ప్రపంచ వేదికపై తనదైన స్థానాన్ని ఏర్పరుచుకుంటున్న భారతదేశం వరకు సాగిన ఈ ప్రస్థానం స్ఫూర్తిదాయకం."స్వాతంత్ర్యం మనకు లభించిన వరం మాత్రమే కాదు---భవిష్యత్ తరాలకు మనం అందించాల్సిన బాధ్యత."ఆ బాధ్యతను యువత స్ఫూర్తిగా స్వీకరించి, జ్ఞానం--నైపుణ్యం--నైతికత--దేశభక్తితో ముందుకు సాగితే, రాబోయే భారతదేశం మరింత శక్తివంతమైన, సమానత్వంతో కూడిన, అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుంది.

జై హింద్!
వందే మాతరం!

## ఎల్‌నినో ప్రభావం పశువులపై ప్రభావాలు, పశు గ్రాస యాజమాన్యంపై విద్యార్థులకు అవగాహన



**ఎమ్మిగనూరు, ఆగస్టు 14(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బనవాసిలో వెటరినరీ కళాశాల, వెటరినరీ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎల్‌నినో ప్రభావం, పశువులపై దాని ప్రభావాలు, పశుగ్రాస కొరతను అధిగమించేందుకు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెటరినరీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గురువిష్ణు, కేవీకే బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.వి. నివేంజన్ రెడ్డి, డాక్టర్ టీ. శ్రీచంద్ర, డాక్టర్ వై. మౌనికతో పాటు వెటరినరీ కళాశాల, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో జూన్, జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు, ఆగస్టులోనూ దాని ప్రభావం కొనసాగే అవకాశం, తద్వారా వ్యవసాయం, పశుసంవర్ధక రంగాలు ఎదుర్కొనే సవాళ్లను విద్యార్థులకు వివరించారు. అలాగే ఎల్‌నినో ప్రభావం 2027 మార్చి వరకు కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, సెప్టెంబర్‌లో ఇండియన్ ఓషన్ డైపోల్ పాజిటివ్‌గా మారితే దాని ప్రభావం కొంత మేర తగ్గే అవకాశం ఉందని తెలిపారు.కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాల్లో మేకలు, గొర్రెల పెంపకం రైతులకు ప్రధాన జీవనోపాధిగా ఉన్నందున, వర్షాభావ పరిస్థితుల్లో పశుగ్రాస కొరతను ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ పశుగ్రాస వనరులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సజ్జ, ఇతర పశుగ్రాస ధాన్యాలు, అనుకూలమైన పశుగ్రాస పంటల విత్తనాలను ముందుగానే సమకూర్చుకుని సాగు చేయడం ద్వారా ఎండాకాలం, వర్షాభావ పరిస్థితుల్లో పశుగ్రాస కొరతను అధిగమించవచ్చని వివరించారు.పశువులు, మేకలు, గొర్రెలకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని శాస్త్రవేత్తలు తెలిపారు.

## హెచ్‌ఐవీపై అవగాహన కార్యక్రమం




**బేతంచెర్ల :ఆగష్టు 14(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో ఏపీ సాక్స్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దిశా ఎల్‌ఈడీ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్, సుఖవ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఏల్‌డబ్ల్యూ సి. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ యువత హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండటం ద్వారా వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. చికిత్స కంటే నివారణే మేలని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్‌ఐవీ ఉన్న గర్భిణి నుంచి బిడ్డకు, కలుషిత సూదులు, సిరంజీలు, పరీక్షించని రక్తం ద్వారా హెచ్‌ఐవీ సంక్రమించే అవకాశం ఉందని వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్‌ఐవీ పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. హెచ్‌ఐవీ నిర్ధారణ అయిన వారికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఆర్‌టీ, లింక్ ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యుల సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చన్నారు. హెచ్‌ఐవీ ఉందనే కారణంతో ఎవరిపైనా వివక్ష చూపకూడదని, హెచ్‌ఐవీ ఎయిడ్స్ చట్టం-2017 ప్రకారం వివక్ష శిక్షార్హమైన నేరమని తెలిపారు. హెచ్‌ఐవీపై సందేహాలు, అనుమానాలు ఉంటే జాతీయ హెల్ప్‌లైన్ 1097కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చన్నారు. కండోమ్ బాక్సుల వినియోగంపై ఉన్న ఇబ్బందులపై కూడా అవగాహన కల్పించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గ్రామాల్లో అవగాహన సదస్సులు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత, మహిళలు, పొదుపు సంఘాల సభ్యులు, కార్మికులు, గ్రామ ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కవిటం, పోడూరు లలో పరకాల ట్రస్ట్ సేవా కార్యక్రమాలు.




**పోడూరు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 14.** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కవిటం పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కవిటం, పోడూరు లలో పలు సేవా కార్యక్రమాలు జరుపనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్య మోహన్, ట్రెజరర్ పరకాల రాజేశ్వరరావు లు తెలిపారు.కవిటం లో పరకాల ట్రస్ట్ భవన్ వద్ద శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోడూరు లోని భవిత స్కూలుకు 25 వేల విలువైన కంప్యూటర్ ను పరకాల ట్రస్ట్ తరపున బహుకరించనున్నట్లు తెలిపారు. కవిటం గ్రామంలోని ఎంపీపీ స్కూలుకు రూ 10 వేల విలువైన 5 సీలింగ్ ఫ్యాన్లు బహుకరించనున్నట్లు తెలిపారు. భవిత స్కూలుకు గతంలో పరకాల ట్రస్ట్ తరపున ప్రింటర్, క్రీడా సామాగ్రి బహుకరించినట్లు వారు తెలిపారు. కవిటం గ్రామంలో పరకాల ట్రస్ట్ భవనం వద్ద పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ, జండా వందనం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పరకాల ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు దచేస్తున్నదని రానున్న రోజుల్లో మరిన్ని విస్తృతంగా నిర్వహిస్తామని సూర్య మోహన్, రాజేశ్వరరావు లు తెలిపారు.

# ఆర్ అండ్ ఆర్ కట్ ఆఫ్ డేట్ పొడిగించాలి.





సిపిఐ.

**కూనవరం ఆగస్టు 14,ప్రజాజ్యోతి** పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన కట్ ఆఫ్ డేట్ 10-10-2022 తొలగించి, నిర్వాసితులను తరలించే రోజు వరకు 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ యువకుడికి ప్యాకేజీ ఇవ్వాలని సిపిఐ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దారుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కామ్రేడ్ లంబు శ్రీనివాసరావు మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో పోలవరం కాలువల కోసం భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు 36 లక్షలు ఇచ్చి ఇక్కడ గిరిజనులకు 10 లక్షలు ఇచ్చి ఇప్పటికే ప్రభుత్వం మోసం చేసిందని దాంతో ఆగక ఇప్పుడు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో కూడా మోసపూరిత కట్ ఆఫ్ డేట్ తో నిర్వసితుల పిల్లలను మోసం చేయడం సరైనది కాదని అన్నారు. 2022 నాటికి 18 ఏళ్లు నిండని ఎంతమంది యువ తీ యువకులు అప్పటినుంచి ఇక్కడే ఉంటున్నారని వాళ్లందర్నీ వట్టి చేతులతో బయటికి పంపించాలనుకోవడం ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదని అన్నారు. అంతేకాకుండా వర్షాభావ ప్రభావంతో ఇప్పటివరకు వరి నాట్లు ఎక్కడ పడలేదని దీన్ని దృష్టిలో పెట్టుకొని కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువుప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకుంటే ఈ నెల 26వ తేదీన ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జుత్తుక సూర్య చంద్రరావు, సోడే కన్నారావు, బుడిపిటి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు సోడే దివాకర్, సోడే విజయ, సోడె దుర్గయ్య, మడకం జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గణపతి ఆలయ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

ఫ్యాక్టరీ సిబ్బంది ఆంక్షలపై గ్రామస్తుల ఆగ్రహం

**చెన్నూరు: ఆగస్టు 14** మండలంలోని దౌలతాపురం గ్రామంలోని ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న శ్రీ గణపతి ఆలయ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తే ఇకపై సహించేది లేదని గ్రామస్తులు తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఆలయాన్ని గ్రామస్తులంతా ఒక్కటై అభివృద్ధి చేసుకుంటుంటే, అందుకు అడ్డుపడటం దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. 1980లో రైతులు, కార్మికుల సహకారంతో నిర్మించిన ఆలయం 1980 సంవత్సరంలో అప్పటి రైతులు, కార్మికుల సహకారంతో శ్రీ గణపతి ఆలయాన్ని నిర్మించారని గ్రామస్తులు తెలిపారు. ఆ రోజుల్లో ఆలయంలో వినాయక స్వామివారికి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించేవారని గుర్తుచేశారు. ఫ్యాక్టరీ మూతపడిన అనంతరం ఆలయాన్ని పట్టించుకునే నాథుడు లేకపోవడంతో ఆలయం క్రమంగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఇటీవల దౌలతాపురం గ్రామ పెద్దలు, యువత ముందుకు వచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. ఎవరినీ ఆశ్రయించకుండా, ఎవరి నుంచి ప్రభుత్వ నిధులు కోరకుండా, గ్రామస్తుల చందాలతోనే ఆలయానికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి, చుట్టుపక్కల కంపచెట్లను తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ప్రతిరోజూ పూజా కార్యక్రమాలను కూడా గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్నారు. అభివృద్ధి చేస్తుంటే ఆంక్షలు ఎందుకు? అయితే ఆలయం అభివృద్ధి చెందడాన్ని చూసి కొందరు ఫ్యాక్టరీ సిబ్బంది, తాము ఫ్యాక్టరీ ఇన్‌చార్జ్‌లమంటూ వివిధ ఆంక్షలు విధిస్తూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఏళ్ల తరబడి ఆలయాన్ని పట్టించుకోనప్పుడు లేని ఆంక్షలు.. గ్రామస్తులు చందాలు వేసుకుని ఆలయాన్ని అభివృద్ధి చేస్తుంటే ఇప్పుడు ఎందుకు?" అని ప్రశ్నించారు. ఆలయం ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలకు సంబంధించినదని స్పష్టం చేశారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటుంటే అడ్డుకోవడం తగదన్నారు. అడ్డుకుంటే పై అధికారులను ఆశ్రయిస్తాం ఆలయ అభివృద్ధి పనులకు ఇకపై ఎలాంటి ఆటంకాలు కల్పించినా గ్రామస్తులు మౌనంగా ఉండబోరని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత శాఖల ఉన్నతాధికారులను కలిసి పూర్తి వివరాలను తెలియజేసి, ఆలయ అభివృద్ధికి చట్టబద్ధమైన మార్గంలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. "దేవుడి ఆలయ అభివృద్ధిని అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు. గ్రామస్తుల ఐక్యతను తక్కువ అంచనా వేయవద్దు. ఆలయ అభివృద్ధి ఆగదు.. ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు" అని గ్రామస్తులు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో దౌలతాపురం గ్రామ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ యువతతో పాటు తుపాకుల జనార్దన్ రెడ్డి, మడతల నాగ సుబ్బారెడ్డి, గణపతి కరుణాకరన్, గోపిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రసాద్, రవి, సతీష్, వంశీధర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పవన్, మధు, అరుణ్, శేఖర్, మౌలాలి, చందు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయ అభివృద్ధికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.




# కూనవరం మండలంలోని10 గ్రామాలకు భూమి ప్యాకేజీ, ఆర్ అండ్ ఆర్ వెంటనే ఇవ్వాలి

## కాలయాపన చేస్తే ఐటీడీఏ ముట్టడి తప్పదు

## -- ఆదివాసి గిరిజన సంఘం

**కూనవరం ఆగస్టు 14 ప్రజా జ్యోతి**

**పోలవరం జిల్లా, కూనవరం:** కూనవరం మండలంలోని జరిగిన ఈ సమావేశం మడకం నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాయం సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం నిర్వాసిత 10 గ్రామాలకు ఇప్పటివరకు భూమి ప్యాకేజీ, ఆర్ అండ్ ఆర్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మండిపడ్డారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని గొప్పగా ప్రకటనలు చేస్తోంది. మరోవైపు ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజలకు భూమి ప్యాకేజీ, పునరావాసం కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కూనవరం మండలంలోని అయ్యవారిగూడెం, వెంకన్నగూడెం, చిన్నారుకూరు, రేపాక, భగవాన్‌పురం, కూటూరు, అభిచర్ల, లింగాపురం, రేగులపాడు, కోడేరు గ్రామాలకు ఇప్పటికీ భూమి ప్యాకేజీ ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు. 41.5 కాంటూర్ పేరుతో ప్రజలను మభ్యపెట్టడం వెంటనే ఆపాలి అని పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. గ్రామాలు కాంటూర్ పరిధిలో ఉన్నాయంటూ ప్యాకేజీని నిలిపివేయడం వల్ల నిర్వాసిత కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు. ప్రజల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడటం సరికాదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే 10 గ్రామాలకు భూమి ప్యాకేజీతో పాటు ఆర్ అండ్ ఆర్ అమలు ప్రక్రియను ప్రారంభించాలి. స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా మళ్లీ కాలయాపన చేస్తే ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్యాకేజీ అమలుపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు, వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభించే వరకు ఐటీడీఏను వీడేది లేదని స్పష్టం చేశారు. 10 గ్రామాల ప్రజలు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ప్రాజెక్టు పూర్తి చేయడం ఎంత ముఖ్యమో ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న ఆదివాసుల ప్రజలకు న్యాయం చేయడం అంతే ముఖ్యమని ప్రభుత్వాన్ని గుర్తు చేశారు త్వరలోనే ఆయా గ్రామాల ప్రజలు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగే పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల ప్రజల సిద్ధంగా ఉండాలని కోరారు ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు తెల్లం తమ్మయ్య మండల కార్యదర్శి బాబు బొర్రయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మండల కమిటీ సభ్యులు బొగ్గ సుబ్బయ్య, సోడి శంకర్ ధర్మల అమ్మాజీ గుండం బాబురావు మాడెం బాబురావు సోడే శ్రీరాములు వూయిక కన్నయ్య చిచ్చడి సత్యనారాయణమడకం రమేష్ జెట్టి పండయ్య మడకం నగేష్ మడకం సత్యనారాయణ మడివి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## గొల్లప్రోలులో శరవేగంగా అభివృద్ధి పనులు: 16వ వార్డులో కారం మిల్లు రోడ్డు పనుల ప్రారంభం

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జనసేన పార్టీ నాయకులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం గొల్లప్రోలు టౌన్ 16వ వార్డు పరిధిలోని కారం మిల్లు రోడ్డు నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయనున్నట్లు పార్టీ గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిఠాపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జనసేన పార్టీ టౌన్ ఇంచార్జ మామిడాల సూరిబాబు, గరగ తాతాజీ, 16వ వార్డు ఇంచార్జ్ పిడక బాబురావు, 17వ వార్డు ఇంచార్జ మొగలిరాజా, 12వ వార్డు ఇంచార్జ బల్రెడ్డి నాని వీరితో పాటు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, జనసేన వీర మహిళలు పాల్గొని పనులను పర్యవేక్షించారు. స్థానిక వార్డు ప్రజలు రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ధ్రువీకరణ జరగని ఓటర్లకు నోటీసుల జారీ.

**పోడూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 14.** పోడూరు గ్రామంలోని గ్రామ సచివాలయంలో సర్ ప్రక్రియలో భాగముగా మ్యాపింగ్ కాని, లింక్ కాని వారికి ఆయా బూత్ పరిధిలో బి యల్ ఓ లు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు.నోటీసులు అందిన వారు సచివాలయంకు రాగా వారి యొక్క ఓటు హక్కు ను తిరిగి పునరుద్ధరించడం జరగటానికి తహసీల్దార్ అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన 12 గుర్తింపు కార్డులలో ఓటరు యొక్క ఏదైనా 2 గుర్తింపు కార్డులలో వారి వివములు సరిపోల్చటం జరుగుతుందని వారికి తెలిపారు. అవగాహనకు కు పోడూరు పోలింగ్ స్టేషన్ నెంబర్ 158 నుండి 165 వరకు నోటీసులు జారీ చేసిన ఓటర్లు హాజరయ్యారు. పోడూరు మండలం పరిధిలోని ఆచంట నియోజకవర్గం కు సంబంధించి 2595 మందికి పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం నకు సంబంధించి 1308 మందికి మొత్తం 3903 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు.

## పీజీఆర్ఎస్‌కు 32 అర్జీలు

**అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సూచన



**బాపట్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజలు అందజేసే అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అర్జీదారుల నుంచి సమస్యలను స్వయంగా విని అర్జీలను స్వీకరించారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మొత్తం 32 అర్జీలను సమర్పించారు. అర్జీలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అర్జీపై అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఆర్డీవో ఏ.హరికుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.హాసిని, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, డీఆర్‌డీఏ, డ్వామా, మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం కారుణశ్రీ, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ సాంబశివరావు, సీపీవో ఏఎస్.రాజు, డీపీవో ఎల్.ప్రభాకర్‌రావు, డీఐఓ కోదండరామ్, జిల్లా అగ్నిమాపక అధికారి వినయ్, ఆర్టీసీ ఆర్ఎం విమల, తహశీల్దార్ సలీమా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఘనంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ 'తిరంగా ర్యాలీ'

**అంబరాన్ని అంటిన విద్యార్థుల దేశభక్తి ఉత్సాహం**

**హోరెత్తిన "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" నినాదాలు**





**పోరుమామిళ్ల ఆగస్టు 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున అత్యంత వైభవంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహించారు. స్థానికంగా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి, విద్యార్థుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, నేటి యువతలో దేశభక్తిని మరియు జాతీయ భావాలను పెంపొందించే ఉద్దేశంతో ఈ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆకట్టుకున్న 80 మీటర్ల భారీ జాతీయ జెండాఈ ర్యాలీలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన 80 మీటర్ల భారీ జాతీయ జెండా అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులందరూ జాతీయ జెండాను చేబూని గౌరవప్రదంగా ఊరేగింపుగా సాగారు. "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" నినాదాలతో పోరుమామిళ్ల పట్టణ వీధులన్నీ హోరెత్తి, పండగ వాతావరణం సంతరించుకుంది.దేశాన్ని బలమైన శక్తిగా తీర్చిదిద్దాలి ఏబీవీపీ నాయకుడు అభిలాష్ ఈ సందర్భంగా నాయకుడు అభిలాష్ మాట్లాడుతూ... "స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. రేపటి భారతదేశాన్ని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. ఈ తిరంగా ర్యాలీని విజయవంతం చేసిన విద్యార్థులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, స్థానిక ప్రజలకు మరియు మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్య నేతలు, అధికారుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో ప్రముఖులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలిపారు.

**ప్రజాప్రతినిధులు నాయకులు:** పూర్వ రాష్ట్ర నాయకులు మరియు బీజేపీ రాష్ట్ర నాయకుడు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, నాగేంద్ర, రమణచారి. ప్రభుత్వ అధికారులు సిఐ హేమ సుందర్ రావు, ఎంఈఓ ఓబులేసు, ఎంపీడీవో ఉపేంద్ర. ఏబీవీపీ ప్రతినిధులు ఏబీవీపీ నాయకులు చంద్ర, కార్తీక్, హర్ష, శివ, బ్రహ్మయ్య, ముని, సతీష్, జైచంద్ర, రవీంద్ర, యాసిన్, రితీష్, దినేష్. వీరితో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్రువీకరణ జరగని ఓటర్లకు నోటీసుల జారీ.



**పోదూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 14.** పోదూరు గ్రామంలోని గ్రామ సచివాలయంలో సర్ ప్రక్రియలో భాగముగా మ్యాపింగ్ కాని, లింక్ కాని వారికి ఆయా బూత్ పరిధిలో బి యల్ ఓ లు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు.నోటీసులు అందిన వారు సచివాలయంకు రాగా వారి యొక్క ఓటు హక్కును తిరిగి పునరుద్ధరించడం జరగటానికి తహసీల్దార్ అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన 12 గుర్తింపు కార్డులలో ఓటరు యొక్క ఏదైనా 2 గుర్తింపు కార్డులలో వారి వివరములు సరిపోల్చటం జరుగుతుందని వారికి తెలిపారు. అవగాహనకు కు పోదూరు పోలింగ్ స్టేషన్ నెంబర్ 158 నుండి 165 వరకు నోటీసులు జారీ చేసిన ఓటర్లు హాజరయ్యారు. పోదూరు మండలం పరిధిలోని ఆచంట నియోజకవర్గం కు సంబంధించి 2595 మందికి పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం నకు సంబంధించి 1308 మందికి మొత్తం 3903 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు.

## రంగాపురంలో రైతులకు సబ్సిడీపై వేరుశెనగ విత్తనాల పంపిణీ



**బేతంచెర్ల:ఆగష్టు 14(ప్రజా జ్యోతి)**ఖరీఫ్--2026 సీజన్‌కు సంబంధించి బేతంచెర్ల మండలంలో వాల్యూ చైన్ క్లస్టర్ కింద రైతులకు వేరుశెనగ విత్తనాలను 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. టి సి జి ఎస్–1694 రకం వేరుశెనగ విత్తనాలు మొత్తం 150 క్వింటాళ్లు మండలానికి కేటాయించగా, హెచ్.కొట్టాల గ్రామానికి 45 క్వింటాళ్లు, కొత్తపల్లి గ్రామానికి 45 క్వింటాళు ఆర్ యస్ రంగాపురం గ్రామానికి 60 క్వింటాళ్లు కేటాయించినట్లు తెలిపారు. రంగాపురం గ్రామంలో 60 క్వింటాళ్లకు సమానమైన 200 ప్యాకెట్ల వేరుశెనగ విత్తనాలను ఉచిత వేరుశెనగ పంపిణీ పథకం కింద 130 మంది రైతులకు అందజేశామని మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నారు.అదేవిధంగా బ్లాక్ డెమోన్స్ట్రేషన్ కార్యక్రమం కింద ఆర్ యస్ రంగా పురం గ్రామానికి చెందిన 62 మంది రైతులకు సబ్సిడీపై వేరుశెనగ విత్తనాలను అందించి నట్లు తెలిపారు. క్వింటాల్‌కు రూ.5,100 చొప్పున, 30 కేజీల బస్తాకు రూ.1,530 చొప్పున విత్తనాలను రైతులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంగాపురం గ్రామ రైతులతో వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌కుమార్ రెడ్డి పంట స్థితిగతులపై చర్చించారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంతో పాటు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు, రైతులకు అందుతున్న సబ్సిడీలపై అవగాహన కల్పించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## సీతక్క స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించడమే నిజమైన నివాళిలి

-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి -




**బుట్టాయగూడెం ఆగష్టు 14((ప్రజాజ్యోతి):-**ఆదివాసీల అభివృద్ధి కోసం సీతక్క ఎన్నో పోరాటాలు చేశారని,అదే స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి అని న్యూ డెమోక్రసి పార్టీ జిల్లా నాయకులు కారం రాఘవ ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ తగరం బాబురావు అన్నారు.సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతక్క సంతాప సభ మామిడి మురళి అధ్యక్షతన దండపూడి గ్రామంలో శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ సభనుద్దేశించి జిల్లా నాయకులు కారం రాఘవ ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ తగరం బాబురావు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘ కాలంగా సాయుధ దళ కమాండర్ గా ఆదివాసీల హక్కుల కొరకు పోడు భూముల రక్షణ కొరకు అనేక ఉద్యమాలు సాగించిన కామ్రేడ్ సీతక్క గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటున్నారని ఆమె ఈనెల 11వ తారీఖున ఖమ్మంలో తుది శ్వాస విడిచారని తెలిపారు.సీతక్కతో పశ్చిమ ఏజెన్సీ ప్రాంతానికి ఉన్న అనుబంధం, వల్ల ఆమె భౌతిక గాయాన్ని కన్నాపురం లోని పార్టీ ఆఫీసుకు తీసుకువచ్చి ప్రజల సందర్శనార్థం ఉంచడం జరిగిందని అనంతరం ఆమె భౌతిక గాయానికి కన్నాపురం లోనే అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు.అమరుడు కామ్రేడ్ ధర్మన్న సహచారిగా ఆయనతో కలిసి విప్లవ ఉద్యమంలో ఆరోగ్యం సహకరించేంతవరకు పాల్గొన్నారని తెలిపారు.ధర్మన్న నేతృత్వంలో ఏర్పడ్డ రామ నర్సాపురం అడవి గ్రామం వద్ద జరిగిన ఎదురు కాల్పులలో ధర్మన్న అమరత్వం చెందగా కామ్రేడ్ సీతక్క తప్పించుకోవడమే కాకుండా మిగిలిన ధళ సభ్యులను రక్షించిన ధైర్యశాలి అని కొనియాడారు.నేడు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలతో ఇతర వర్గాలతో పాటు ఆదివాసీల హక్కులపై కూడా దాడి జరుగుతుందన్నారు.అటవీ పుత్రులను అడవి నుండి వారి భూముల నుండి నిర్వాసితులను చేసేందుకు పాలకులు చేసిన కుట్రలకు వ్యతిరేకంగా సీతక్క స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించడమే సీతకకు మనం అర్పించే నిజమైన నివాళులు అని వారు అన్నారు. సీతక్కకు జోహార్లు సాధిస్తాం సీతక్క ఆశయాలను అంటూ నినాదాలు చేశార. బుధవారం వస్తే ఏజెన్సీ గ్రామాలలో ఉన్న సమస్యలపై అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు రాసి ఇచ్చే వారిని అన్నారు.ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించే వారని జ్వరాలు మలేరియా టైఫాయిడ్ కామెర్లు లాంటి వాటికి ధర్మన్న ,సీతక్క వైద్యం చేసే వారని తెలిపారు.ఏజెన్సీలో పోడు భూములు కొట్టించి ఆదివాసీల చేత వ్యవసాయం చేయించేవారు అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కరగాల లచ్చిరెడ్డి, బొందల శ్రీను,రామన్న,పేతురు, మామిడి చెన్నారెడ్డి, కరకాల శకుంతల, తుమ్మిరి గంగ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా ప్రత్తిపాడు అఖిల్ కాలేజీ ఉత్సవ్ 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

-- ముఖ్య అతిథులుగా సీఐ బీవీఎస్ అప్పారావు,దర్శకుడు చంద్ర మహేష్..
--30 మంది వృద్ధులకు చీరల పంపిణీ
--టాప్-5 ర్యాంకర్లకు ఘన సన్మానం,బహుమతుల ప్రదానం
--ఘనంగా చైర్మన్ గంగాధర్ జన్మదిన వేడుకలు
--ప్రతి ఏటా ఆగస్టు 14న అఖిల్ ఉత్సవ్ నిర్వహణ




**కాకినాడ జిల్లా ఆగస్టు 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్‌లో అఖిల్ కాలేజ్ ఆధ్వర్యంలో అఖిల్ ఉత్సవ్ ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం,ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ప్రతి ఏటా ఆగస్టు 14న ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు. వేడుకలకు ప్రముఖ సినీ దర్శకుడు చంద్రమహేష్,సినీ నిర్మాత బాలకృష్ణ,కాకినాడ శ్రీవేద జూనియర్ కాలేజ్ డైరెక్టర్ ఆకుమర్తి ప్రసాద్,అన్నవరం శ్రీ శారదా విద్యా సంస్థల చైర్మన్ వర్మ తదితరులు హాజరయ్యారు.ముఖ్య అతిథుల చేతుల మీదుగా 30 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.అలాగే గత ఏడాది ఇంటర్మీడియట్‌లో టాప్-5 ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు సిఐ బివిఎస్ అప్పారావు,సినీ దర్శకుడు చంద్రమహేష్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అఖిల్ స్కూల్ అండ్ కాలేజీ చైర్మన్ ఇనకోటి గంగాధర్ జన్మదినం సందర్భంగా కరస్పాండెంట్ ఇనకోటి సునీత,ఆకుల కృష్ణ,ఆకుల నవీన్ సమక్షంలో సిబ్బంది,విద్యార్థులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ సేవాభావం, ప్రతిభను పెంపొందించుకోవాలని గంగాధర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో అఖిల్ స్కూల్ అండ్ కాలేజ్ సిబ్బంది,ఉమర్ అలీషా స్కూల్ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం.. బాధితులకు అండగా ఉంటాం

ఎటపాక మండలంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి విస్తృత పర్యటన
పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు
'ఇంటింటికీ తెలుగుదేశం'లో ప్రజల సమస్యల స్వీకరణ
పోలవరం ముంపు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి




**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజలకు అవసరమైన రహదారులు, మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తామని తెలిపారు. శుక్రవారం ఎటపాక మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.

### పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పలు గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. త్రిపురపెంటవీడు గ్రామంలో మంజూరైన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయగా, గన్నవరం పంచాయతీ పరిధిలోని కాపుగోంపల్లి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన పలు అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో రహదారుల అభివృద్ధితో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

### 'ఇంటింటికీ తెలుగుదేశం'తో ప్రజల్లోకి..

లక్ష్మీపురం, రాంగోపాలపురం, చోడవరం గ్రామాల్లో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీషాదేవి పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

నెల్లిపాక గ్రామానికి చెందిన దివంగత వెంకన్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి పార్టీ, నాయకులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

### పోలవరం ముంపు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

చోడవరం పర్యటన సందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రజలు తమ దీర్ఘకాలిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు కారణంగా వరద ముంపునకు గురవుతున్న గ్రామాలు, వ్యవసాయ భూములకు సంబంధించి కాంటూరు లెవెల్‌ను పరిగణనలోకి తీసుకుని తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రాలు అందజేశారు.

### ప్రజల వినతులపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు

పోలవరం ముంపు గ్రామాలకు సంబంధించిన కాంటూరు లెవెల్ సమస్య, నష్టపరిహారం, రక్షణ చర్యల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంపు బాధిత ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే శిరీషాదేవి పేర్కొన్నారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనులను చేపట్టి రంపచోడవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపాలిటీలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న పార్ట్నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్" కార్యక్రమం లో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆగష్టు 14న విస్తృత స్థాయిలో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేయాలని కార్యక్రమ మార్గదర్శకాల్లో సూచించారు.బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఆర్డీవో చంద్రమోహన్,టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి,యఫ్. ఆర్.ఓ నయీమ్ అలీ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. స్వచ్ఛమైన, పచ్చదనంతో కూడిన వాతావరణం కోసం ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించేందుకు ముందుకు రావాలని సూచించారు. యఫ్. ఆర్.ఓ నయీమ్ అలీ మాట్లాడుతూ చెట్లు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు.నేడు నాటిన మొక్కలు రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహసీల్దార్ తిరుమల బాబు,యంగ్ ప్రొఫెషనల్ ఎస్.కె. బాషా తో పాటు మున్సిపాలిటీ,రెవిన్యూ అధికారులు, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవరం చప్టా ఎత్తు పెంచండి.. వరద కష్టాల నుంచి గట్టెక్కించండి!

వరద ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్

ఎమ్మెల్యే శిరీషాదేవికి స్థానిక ప్రజలు, రైతులు, జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక వినతి

బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి ఏటా ప్రజల నరకయాతన

తాత్కాలిక మరమ్మతులు వద్దు..శాశ్వత నూతన చప్టా నిర్మాణమే ముద్దు

**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** గోదావరి వరదలతో ప్రతి ఏటా జలదిగ్బంధంలో చిక్కుకుంటున్న లక్ష్మీపురం--గన్నవరం ప్రధాన రహదారి సమస్యకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు, రైతులు, జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. కృష్ణవరం సమీపంలోని లోతట్టు చప్టాను పూర్తిగా తొలగించి, వరద తీవ్రతను తట్టుకునేలా ఎత్తు పెంచి నూతన వంతెన నిర్మిం చాలని కోరారు. శుక్రవారం ఎటపాక పర్యటనకు వచ్చిన రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవికి లక్ష్మీపురంలో గ్రామస్థులు, నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఈ సమస్య తీవ్రతపై జిల్లా కలెక్టర్‌కు కూడా అర్జీ సమర్పించినట్లు వారు గుర్తుచేశారు.



లక్ష్మీపురం–గన్నవరం రహదారి వరద ముంపు సమస్యపై ఎమ్మెల్యే శిరీషాదేవికి వినతిపత్రం అందజేస్తున్న జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక ప్రతినిధులు, ఐదు పంచాయతీల గ్రామస్థులు, రైతులు

**స్తంభిస్తున్న ఐదు పంచాయతీల రాకపోకలు**

గోదావరి నీటిమట్టం పెరిగిన ప్రతిసారీ కృష్ణవరం లోతట్టు చప్టా వద్ద వరద నీరు భారీగా చేరి లక్ష్మీపురం--గన్నవరం ప్రధాన రహదారి నీట మునుగుతోంది. దీంతో ప్రధానంగా కృష్ణవరం, గన్నవరం, నల్లకుంట, గౌరిదేవిపేట, నందిగామ ఈ ఐదు పంచాయతీల ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోతున్నాయి. వరదలు తగ్గేంత వరకు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిత్య ప్రయాణికులు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అత్యవసర వైద్యం అందక.. పంటలు తరలించలేక కన్నీళ్లు!**

“వరద ముంపు సమయంలో అత్యవసర పరిస్థితులు వస్తే చావుబతుకుల మధ్య పోరాడాల్సి వస్తోంది. ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రులకు తరలించడం నరకప్రాయంగా మారుతోంది” అని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా వ్యవస్థ స్తంభించడంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించలేక తీవ్రంగా నష్టపోతున్నారని వారు వాపోయారు.

**అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి**

కేవలం తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సాంకేతిక పరిశీలన జరిపి నూతన వంతెన, ఎత్తైన రహదారి నిర్మాణానికి తగిన అంచనాలు రూపొందించాలని స్పష్టం చేశారు. శాశ్వత నిర్మాణం చేపడితేనే వందలాది మంది ప్రజలకు వరద కష్టాలు తప్పుతాయని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు కె. నిరీక్షణ రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. దైవ ప్రసాద్, జాతీయ ముఖ్య సలహాదారు ఉయిక పీటర్ సింగయ్య, నాయకులు ఇర్ప యేసుబాబు, జలకం భీమయ్యలతో పాటు ఐదు పంచాయతీల గ్రామస్థులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎటపాక మండల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన జనసేన నాయకులు

మారసు గంగాధర్ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

ఎటపాక, కన్నాయిగూడెం రహదారి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి

**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని పలు సమస్యలను జనసేన నాయకులు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఎటపాక మండలంలో శుక్రవారం పర్యటించిన సందర్భంగా జనసేన నాయకుడు మారసు గంగాధర్ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి ఎమ్మెల్యే విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. మండల పరిధిలో గోదావరి నది వద్ద రెండు పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గొల్లగూడెం గ్రామంలో సీసీ రోడ్డు, నందిగామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, కన్నాయిగూడెం పంచాయతీ పరిధిలోని కమ్మరిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎటపాక నుంచి కన్నాయిగూడెం వరకు ఉన్న 7.8 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని కోరారు. అలాగే ఎటపాక నుంచి కన్నాయిగూడెం వరకు కరకట్ట నిర్మాణం చేపట్టి వరదల సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మండల అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని, రహదారి తదితర పనులను త్వరితగతిన ప్రారంభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారసు గంగాధర్, కొమ్ము వెంకటేష్, కొమ్ము మహేష్, కార్తీక్, వెంకన్నబాబు, రఘు, సాయి, కొట్టే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎటపాక మండల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన జనసేన నాయకులు
మారసు గంగాధర్ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి
ఈ కార్యక్రమంలో మారసు గంగాధర్, కొమ్ము వెంకటేష్, కొమ్ము మహేష్, కార్తీక్, వెంకన్నబాబు, రఘు, సాయి, కొట్టే కృష్ణ తదితరులు పాల్నారు.



## నాగభూషణం కళాశాల విద్యార్థుల

– హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్) బద్వేల్‌లోని ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో “హర్ ఘర్ తిరంగా” ర్యాలీ ని కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యత మరియు జాతీయ జెండాపై గౌరవాన్ని ప్రజల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ 300 అడుగుల జాతీయ జెండాతో కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమై బద్వేల్ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగిందని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ తెలిపారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో ఎన్‌సీసీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఎన్‌సీసీ ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ నేవల్ విభాగాలకు చెందిన క్యాడెట్లు యూనిఫామ్‌లలో క్రమశిక్షణతో ర్యాలీలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ర్యాలీలో విద్యార్థులు “వందే మాతరం”, “జై హింద్” వంటి నినాదాలతో దేశభక్తిని చాటారు. జాతీయ జెండాలను చేతబూని, దేశ సమగ్రతను కాపాడాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు సందేశాన్ని అందించారు.“ఒకే దేశం -- ఒకే జెండా -- ఒకే గర్వం” అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ బద్వేల్ పట్టణంలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ కార్యక్రమం లో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాల ఓబులేసు, కళాశాల డీన్ డా.అశోక్, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు, సి.ఈ డా.రామసుధ , కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ నియామకం కొరకు దరఖాస్తు చేయండి.

ఎంఈఓ వెంకటేశ్వర్లు



**చింతూరు ఆగస్ట్ 14 ప్రజాజ్యోతి** చింతూరు. మండలంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను 2026-27 విద్యాసం!!కు గాను అకాడమిక్ ఇన్స్ట్రక్చర్స్ తో పోస్టులు భర్తీ చేయడానికి కమిషనర్ పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేశారు.ఆసక్తిగల అభ్యర్థులు క్రింద తెలపబడిన పోస్టులకు ఆగస్టు 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చునని తెలిపారు .పోస్టుల వివరాలు: స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లము ( ఎస్ ఏ ఇంగ్లీష్ )1, సెకండరీ గ్రేడ్ ( ఎస్ జి టి) 15 పోస్టులు,, ఖాళీల వివరాలు ఎంపీపీఎ స్ నరసింగ పేట ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ దొంగల జగ్గారం ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ అల్లిగూడెం. ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ లంకపల్లి ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ సుర కుంట ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ గంగానమెట్ట ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ లచ్చిగూడెం ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ వంక గూడెం ఎస్జీటీ 1 ఎంపీపీఎ స్ జువ్వి గూడెం ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ కొత్తపల్లి ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ నేలకోట ఎస్ జి టి 1 ఎంపీపీస్ సుకుమామిడి ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ పొల్లురూ ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ పావురులంక ఎస్ జి టి 1 ఎంపీపీఎ స్ ఉలుమూరు ఎస్ జి టి 1 జడ్.పి.హెచ్.ఎస్ చింతూరు యస్ ఎ ఇంగ్లీష్ 1 అని తెలిపిన విధంగా ఖాళీలు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ తో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.దరఖాస్తు చేయుటకు గడువు తేదీ 16 ఆగస్టు 2026 నుండి 21 ఆగస్టు 2026 వరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయవలెనని ఎంఈఓ వెంకటేశ్వర్లు ఒక ప్రకటన లో తెలిపారు.

## 394 అడుగుల జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**బేతంచెర్ల:ఆగష్టు14,(ప్రజా జ్యోతి)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బేతంచెర్ల పట్టణంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా 394 అడుగుల భారీ జాతీయ జెండాను ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు మోహన్‌రావు, రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జ్ఞాన సరస్వతి కళాశాల ఇంటర్, డిగ్రీ విద్యార్థులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. భారతమాత వేషధారణ, మేళతాళాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా తహసీల్దార్ నాగమణి, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్, మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య లు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశభక్తి స్ఫూర్తితో దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో నంద్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు, రోటరీ క్లబ్ సభ్యులు, పట్టణ ప్రముఖులు మారుతి కృష్ణ, హుస్సేన్‌రెడ్డి, నాగమోహన్, బుగ్గన చంద్ర, డాక్టర్ సుబ్బారెడ్డి, వీరారెడ్డి, ఉపేంద్ర, కందగడ్డల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

- ప్రజా దర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకం
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్




**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస సి.వి. ఏ.పి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే కూన రవికుమార్ స్వయంగా తెలుసుకున్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి, సమస్యల తీవ్రతను వివరించి తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా నా దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పిస్తున్నామన్నారు . ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామన్నారు.తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్,ఫించన్ గృహ నిర్మాణం వంటి ప్రజల నిత్య జీవితానికి సంబంధించిన సమస్యలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖలు నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవలని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ,ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

# ప్రత్తిపాడులో ఘనంగా మెగా జాబ్‌మేళా..రక్తదాన శిబిరం

--వరుపుల రాజా 51వ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

--ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..

--స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రాజా అభిమానులు



**కాకినాడ జిల్లా ఆగస్టు 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడులో దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా 51వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో వికాస సహకారంతో మెగా జాబ్‌మేళా,రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి జాయింట్ కలెక్టర్ ఆపూర్వ భరత్,వికాస పీడీ లచ్చారావు,జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు 35 కార్పొరేట్ సంస్థలు పాల్గొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి.10వ తరగతి నుంచి బీటెక్ వరకు విద్యార్హతలు కలిగిన యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా జాబ్‌మేళాను నిర్వహించారు.పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరై ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారు.వరుపుల రాజా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి కూడా విశేష స్పందన లభించింది.రాజా అభిమానులు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.యువత ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సామాజిక సేవలోనూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబి,రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్,ఏలేశ్వరం మండల టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి, గంటిమల్ల రాజ్యలక్ష్మి,తోట రవి,నియోజకవర్గ సీబీఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, టీడీపీ అధికార ప్రతినిధి సుంకర పావని,నియోజకవర్గ పరిశీలకురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి,బీజేపీ నాయకులు కుండల సాయికుమార్ యాదవ్, సింగిలిదేవి సత్తిరాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, సీనియర్ నాయకుడు రెడ్డి అమర్నాథ్ చౌదరి, నాయకులు సోమరౌతు చంద్రమౌళి, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి,లొండ లోవరాజు,అడ్డాల త్రిమూర్తులు,బస్సా ప్రసాద్ మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ,సాధనాల లక్ష్మీబాబు, పోలిశెట్టి శ్రీనివాస్,మదినే దొరబాబు,గవిరెడ్డి గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు కారుణ్య ట్రస్ట్ రూ. 50వేలు ఆర్థిక సాయం



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు14.** ఆచంట నియోజకవర్గంలోని ఆచంట గ్రామ శివారు దొడ్డివారిపాలెంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా జీవిస్తున్న ముగ్గురు పిల్లలకు కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు అండగా నిలిచి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. దొడ్డివారిపాలెంకు చెందిన ప్రస్తుతం అనాధలుగా ఉన్న మాధురి, మహిత, జగదీష్ ల తల్లి మూడు సంవత్సరాల క్రితం మృతి చెందగా, తండ్రి మూడు నెలల క్రితం మృతి చెందడంతో మాధురి, మహిత జగదీష్ లు దిక్కులేని స్థితిలో ఉన్నారు. తల్లిదండ్రుల అండ లేక ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్న వారి పరిస్థితి పలువురిని కలచివేసింది. ఈ ముగ్గురు అనాథ పిల్లల పరిస్థితిని తెలుసు కున్న మానేవారిపాలెంకు చెందిన కడలి రాము వారి సమస్యను కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. పిల్లలు గతంలో పలువురు నాయకులను కలిసి తమ పరిస్థితిని వివరించి సహాయం కోరినప్పటికీ ఆశించిన స్థాయిలో సహాయం అందలేదని తెలిపారు. విషయం తెలుసుకున్న కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు వెంటనే స్పందించి పిల్లలను తన కార్యాలయానికి పిలిపించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. గుంపర్రు గ్రామంలోని తన కార్యాలయం వద్ద ముగ్గురు పిల్లలకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పిల్లలతో మాట్లాడి వారి చదువు, కుటుంబ పరిస్థితి, భవిష్యత్తు అవసరాల గురించి తెలుసుకున్నారు. ఎలాంటి అవసరం వచ్చినా కారుణ్య ట్రస్ట్ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా తుంగ నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయి దిక్కులేని స్థితిలో ఉన్న ముగ్గురు పిల్లల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందిం చానన్నారు. "పిల్లలు పలువురు నాయకులను కలిసి తమ పరిస్థితిని చెప్పుకుని సహాయం కోరినా వారికి సహాయం అంద లేదని తెలిసింది. అలాంటి సమయంలో తమను కలిసిన వెంటనే కారుణ్య ట్రస్ట్ స్పం దించి రూ.50 వేల సహాయం అందించడం వారికి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నానన్నారు. వారి కష్టాన్ని చూసి మనసుకు బాధ కలిగిందని అయితే నావంతు చేయగలిగిన సహాయం చేయడం ఎంతో తృప్తి కలిగించిందన్నారు. తల్లిదండ్రులు లేరనే బాధతో పిల్లలు భవిష్యత్తుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తుంగ నాగేశ్వరరావు తెలిపారు. మీకు ఎలాంటి అవసరం వచ్చినా కారుణ్య ట్రస్ట్‌ను సంప్రదిస్తే మీకు అండగా మేము ఉంటామని అయన తెలిపారు. ధైర్యంగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులు లేరనే లోటు మీ జీవితంలో ముందుకు వెళ్లడానికి అడ్డంకి కాకూడదని ఆ పిల్లలకు నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా మానసికంగా కూడా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కారుణ్య ట్రస్ట్ తరపున ఇలాంటి కుటుంబాలకు సాధ్యమైనంత వరకు సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు అవసరమైన సమయంలో ట్రస్ట్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తమ పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన తుంగ నాగేశ్వరరావుకు ముగ్గురు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. పలువురిని కలిసి తమ పరిస్థితి వివరించినప్పటికీ సహాయం అందని సమయంలో కారుణ్య ట్రస్ట్ వెంటనే స్పందించడం తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. తుంగ నాగేశ్వరరావు అందించిన సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

# ఆమదాలవలస వైసిపి ఇంచార్జి రవికుమార్ కు పోలీస్ కస్టడీ








- చింతాడ తో సహా 14 మందిని విచారణకు తరలింపు
- పోలీస్ కస్టడీకి అనుమతి ఇస్తూ ఆమదాలవలస కోర్టు ఉత్తర్వులు
- అంపోలు జైలు నుండి తరలించిన పోలీసులు
- విధుల్లో ఉన్న మహిళా ఎస్. ఐ పై అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలపై కేసు నమోదు
- ఆమదాలవలస పోలీస్ స్టేషన్ వద్ద భారీ పోలీస్ బందోబస్తు
- మీడియా కవరేజ్ చేయకుండా ఆంక్షలు విధించిన పోలీసులు

**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్:**వైఎస్సార్సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా పర్యటన నేపథ్యంలో బూర్జ మహిళా ఎస్. ఐ ప్రవల్లిక పై అనుచితంగా ప్రవర్తించిన నేపథ్యంలో ఆమదాలవలస నియోజకవర్గం వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్ తో పాటు పలువురి పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ 1 ముద్దాయిగా అంపోలు జైలు లో రిమాండ్ ఖైదీగా ఉన్న చింతాడను శుక్రవారం పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఈయనతో పాటు 14 మంది పై 24 గంటల పాటు పోలీస్ కస్టడీ విధించారు. ఈ మేరకు ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చింతాడ తో పాటు మిగతా 14 మందిని పోలీసు కస్టడీకి ఇవ్వాలని ఆమదాలవలస పోలీసులు కొద్ది రోజుల క్రితం పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జడ్జి 24 గంటల పాటు విచారించేందుకు గురువారం అనుమతిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అంపోలు జైలు నుండి చింతాడ రవికుమార్ తో పాటు 14 మందిని పోలీసులు తరలించారు. చింతాడ రవికుమార్ ను ఆమదాలవలస పోలీస్ స్టేషన్ కు తరలించగా మిగతా 14 మందిని పెద్దపాడు లైన్ లో ఉన్న పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు తరలించారు. విధుల్లో ఉన్న మహిళా ఎస్. ఐ పై అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలపై కేసు నమోదు అయిన నేపథ్యంలో విచారణ నిమిత్తం 24 గంటల కస్టడీ లో కేసుకు సంబంధించిన అంశాలపై పోలీసులు విచారణ చేయనున్నారు. దీంతో ఆమదాలవలస పోలీస్ స్టేషన్ వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మీడియా కవరేజ్ కోసం వచ్చిన మీడియా ప్రతినిధులను కూడా కవరేజ్ చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు.

## మహిళల భద్రత మనందరి బాధ్యత ఎ యస్ పి. హేమంత్



**మోతుగూడెం ఆగస్టు 14. ప్రజాజ్యోతి** మహిళల భద్రత మనందరి బాధ్యత అని చింతూరు ఏ యస్ పి హేమంత్ పేర్కొన్నారు. కల్లేరు లో శుక్రవారం మహిళల భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని ఎ యస్ పి పేర్కొన్నారు. పోలీసువున్నతాధి కారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మొబైల్ వాడకం పెరిగిన కొద్ది మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను, విద్యార్థినులను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ కొంతమంది మోస గాళ్లు మొబైల్ ద్వారా మహిళలను ట్రాప్ చేసి మోసగిస్తారని మొబైల్ తో అప్రమత్తంగా ఉండాలని అలాంటివారు ఎవరైనా మహిళలను అల్లరి పెడితే తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. .మొబైల్ వాడకం పెరుగడం వల్ల మోసాలు కూడా అంతే స్థాయి లో పెరుగు తున్నాయన్నారు.మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉండవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగే యువతను ఉద్దేశించి చెడు వ్యసనాలపై అవ గాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చోని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి ఐ గోపాలకృష్ణ తో పాటు ఎస్సై నరసింహారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోడూరులో తహసీల్దార్ నేత్రత్వంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ.



**పోడూరు. ప్రజాజ్యోతి** ఆగస్టు14. నేడు 80. వ. స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలలో విద్యార్థులలో అన్ని వర్గాల వారిలో దేశభక్తిని మరియు స్వతంత్ర స్ఫూర్తిని నింపుటకు గాను "హర్ ఘర్ తిరంగా " కార్యక్రమంపోడూరులో తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ నేతృత్వంలో శుక్రవారం ఘనంగా జరిగింది. జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యార్థులు, కలిసి దేశభక్తి నినాదాలు చేస్తూ పోడూరు లోని పంచాయతీ ఆఫీసు సెంటర్ నుండి ర్యాలీ జరిపారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి ఎంపీడీఓ బి మంగా కుమారి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో యువ నాయకులు సతీష్ నాయుడు,సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు





**కౌతాళం, ఆగష్టు 14 ప్రజా జ్యోతి** మన 'జాతీయ గేయం' వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకుంటున్న చారిత్రాత్మక వేళ 80వ స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమంలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనాలని గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మన మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరుకుంటూ,శుక్రవారం రోజున వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర నిర్మాణంలో మనమందరం పునరంకితం అవుతూ, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మీ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేస్తూ ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటి పర్యావరణ సంరక్షణకు పాటుపడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రోజున కౌతాళం మండల కేంద్రం నందు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణములో మా కూటమి నాయకులతో కలిసి ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమములో మండల అధికారి స్వర్ణలత, సీనియర్ నాయకులు కురువ వీరేష్, జనసేన మండల నాయకులు రామాంజినేయులు,ఈసీ రఫీక్,నభీ, విజయ్,సలీం, నాగరాజు భరత్ మొదలగు మండల అభివృద్ధి అధికారులు, ఆరోగ్య కేంద్రం అధికారులు పాల్గొనడం జరిగినది

## కంచికామాక్షి ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఆలయంలో శ్రావణ మాస శోభ నెలకొంది. శ్రావణ మాసం తొలి శుక్రవారం కావడంతో ఆలయం భక్తుల తాకిడితో కిటకిటలాడింది. ఆలయ ప్రధాన అర్చకులు గన్నవరపు నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు ,కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణ మాసం మొదటి శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఓం శ్రీ మాత్రే నమః అనే అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా కంచి కామాక్షి ఆలయ కమిటీ అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ ( రమణ ) అమ్మవారిని దర్శించుకున్నారు . ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చికెన్, మటన్ విక్రయాలు బంద్



**బేతంచెర్ల: ఆగష్టు 14,(ప్రజా జ్యోతి)** ఆర్.ఎస్. రంగాపురం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన ఆర్.ఎస్. రంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో చికెన్, మటన్ విక్రయాలు నిర్వహించరాదని పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి దాసరి సుధీర్ నందకుమార్ తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని చికెన్, మటన్ దుకాణాల యజమానులు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఆదేశాలను ఉల్లంఘించి విక్రయాలు నిర్వహించిన వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి చికెన్, మటన్ విక్రయాలు జరగకుండా సంబంధిత దుకాణాల యజమానులు సహకరించాలని పంచాయతీ అధికారులు కోరారు.

# ప్రత్తిపాడులో ఘనంగా వరుపుల రాజా విగ్రహావిష్కరణ

--రాజా పేరు చిరస్థాయిగా నిలిచేలా విగ్రహావిష్కరణ
--ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన రాజా
--రాజా ఆశయాలే సత్యప్రభకు మార్గదర్శకం
--చంద్రబాబు,లోకేష్‌కు అత్యంత ఆత్మీయుడు రాజా
--ప్రత్తిపాడు అభివృద్ధే రాజాకు ఘనమైన నివాళి
--యువత భవిష్యత్తు కోసం ప్రత్యేక కార్యాచరణ
--రాజా ఆశయ సాధనకు సంపూర్ణ సహకారం
--రాజా సేవలను స్మరించుకున్న ప్రజాప్రతినిధులు
--విగ్రహావిష్కరణతో మార్మోగిన ప్రత్తిపాడు





**కాకినాడ జిల్లా ఆగస్టు 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా 51వ జయంతి సందర్భంగా ప్రత్తిపాడులో ఆయన నూతన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగూరి నారాయణ,ఎంపీలు సానా సతీష్ బాబు,తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్,కర్రి పద్మశ్రీ,జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తదితరులు హాజరై వరుపుల రాజా విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల మనస్సుల్లో వరుపుల రాజా ప్రత్యేక ముద్ర వేసుకున్నారని,ప్రజా సేవకు అంకితమైన ఆయన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువనేత నారా లోకేష్‌కు రాజా అత్యంత సన్నిహితంగా ఉండేవారని గుర్తుచేశారు.రాజా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాల సాధన కోసం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ చేపడుతున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.రాజా ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి,యువత భవిష్యత్తుకు కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ,నిమ్మకాయల చినరాజప్ప,వనమాడి కొండబాబు, యనమల దివ్య,పంతం నానాజీ,మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ,పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు,జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్,బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు,మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్, నియోజకవర్గ పరిశీలకురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికార ప్రతినిధి సుంకర పావని,రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, సిపిఎం ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,సీనియర్ నాయకుడు భూపాలపట్నం ప్రసాద్,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబి,కూటమి నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,మంతెన వెంకటరమణ దాసం శేషారావు,పెంటకోట మోహన్,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,తలపంటి బుజ్జి, సూతి వీర ప్రభాకర్,చందువోలు రాజా, వెలుగుల నాని,అంబటి బుజ్జి, బొల్లు చిన్నా,బొండాడ నారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ఆదిత్య విద్యార్థులు

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ముగ్గురు విద్యార్థుల అద్భుత ప్రతిభ
అభినందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి
విద్యార్థుల ప్రతిభపై హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం

**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహిస్తే వారు పట్టుదలతో వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో రాణిస్తారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. క్రీడలు, విద్యతో పాటు ఇతర రంగాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే ప్రదర్శనలో ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో మొత్తం 1,212 మంది పాల్గొనగా, ఆదిత్య పాఠశాలకు చెందిన పునుగుపాటి సాయి అనన్య, పులుసు దీప్తి, రోహిత్ వర్మ తమ ప్రతిభతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఎటపాక మండల పర్యటనలో భాగంగా శుక్రవారం త్రిపురపెంటవీడు గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా కేవలం తొమ్మిదేళ్ల చిన్న వయసులోనే కరాటేలో అద్భుత ప్రతిభ కనబరిచి గిన్నిస్ రికార్డులో చోటు సంపాదించిన రోహిత్ వర్మను ఆమె ప్రశంసిం చారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి నియోజక వర్గానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలు, పతకాలను అందజే శారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన అవకాశాలను కల్పిస్తున్న శ్రీ ఆదిత్య పాఠశాల యాజమాన్యం కడియాల వెంకట్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మిలను ఎమ్మెల్యే అభినందించారు. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందుగా చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కడియాల వెంకట్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో గత తొమ్మిదేళ్లుగా విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం లో తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న కరాటే మాస్టర్ ముత్తు తేజను వారు అభినందించారు.



గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన ఆదిత్య పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాంసం విక్రయాలపై నిషేధం

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్



**బేతంచర్ల:ఆగస్టు 14(ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలో శనివారం మాంసం విక్రయాలను పూర్తిగా నిషేధించినట్లు నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో శాంతి యుత వాతావరణం నెలకొనేలా, ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శనివారం పట్టణంలోని మాంసం దుకాణాలతో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో మాంసం విక్రయాలు, వంటకాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. నిషేధం అమల్లో ఉన్న సమయంలో ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి మాంసం విక్రయించినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మాంసం విక్రయ కేంద్రాల నిర్వాహకులు, హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు నగర పంచాయతీ నిబంధనలకు సహకరించాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలంతా ప్రభుత్వ ఆదేశాలను పాటించి జాతీయ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కమిషనర్ హరి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు నగర పంచాయతీ సిబ్బంది పట్టణంలోని మాంసం విక్రయ కేంద్రాలు, హోటళ్లు, రెస్టారెంట్లను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. నిషేధ సమయంలో మాంసం విక్రయాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# మువ్వన్నెల శోభ.. సంబరాలకు వేళాయె!

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సన్నాహాలు
ముస్తాబైన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు
తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాలలో విద్యార్థుల ముందస్తు వేడుకలు



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేశభక్తిని చాటుతున్న తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాల విద్యార్థులు

**ఎటపాక, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మువ్వన్నెల జెండాలతో ముస్తాబయ్యాయి. పాఠశాల ప్రాంగణాలను జాతీయ జెండాలు, దేశభక్తి నినాదాలు, అమరవీరుల చిత్రపటాలతో అలంకరించి వేడుకలకు సిద్ధం చేశారు. తోటపల్లి గ్రామ పరిధిలోని శ్రీ ఆదిత్య పాఠశాలలో శుక్రవారం ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అరిచేతులు, బుగ్గలపై జాతీయ జెండా రంగులను అలంకరించుకుని దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, వివిధ విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, దేశం పట్ల బాధ్యతను అలవర్చుకోవాలని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట చరిత్ర, జాతీయ జెండా విశిష్టత, దేశ సమగ్రత గురించి విద్యార్థులకు వివరించారు. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది.

# ప్రజాసేవే కారుణ్య ట్రస్ట్ ప్రధాన ధ్యేయం తుంగ నాగేశ్వరరావు

ఆచంట మండలం దొడ్డివారిపాలెం నిరుపేద రెండు కుటుంబాలకు రూ.60 వేల సాయం
కోవిడ్ సమయంలో నిత్యవసరాలు పంపిణీ, దహన సంస్కారాలు వైద్య విద్యకు సాయం
భవిష్యత్తులోనూ సాయం కొరకు సంప్రదిస్తే తక్షణ సాయం
కారుణ్యట్రస్ట్ ఫౌండర్ ఛైర్మన్ తుంగా నాగేశ్వరరావు



**ప్రజాజ్యోతి, యలమంచిలి, ఆగష్టు 14:** మానవసేవే మాధవ సేవ అని భావించి మనుషులకు సాయం చేస్తే దేవునికి సేవ చేసినట్లేనని కారుణ్య ట్రస్ట్ ఛైర్మన్ తుంగా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కారుణ్య ట్రస్ట్ ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి మండలం, గుంపర్రులో కారుణ్య ట్రస్ట్ కార్యాలయంలో రూ.60 వేళ్ళతో రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచంట మండలం, దొడ్డివారిపాలెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ దొడ్డి మాధూరి, మహిత, జగదీష్ ల తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోయారు. ఈ ముగ్గురు పెద్దనాన్న దొడ్డి దుర్గారావు సంరక్షణలో ఉంటున్నారు. మహిత అనే అమ్మాయికి చిన్నతనం నుండి టిబి వ్యాధికి బాధపడుతోంది. వైద్య చేయించేందుకు ఆర్థికస్థోమత లేదని, సాయం చేయాలని వారడంతో చలించిపోయానని వెంటనే స్పందించి వారి కుటుంబాని రూ.50,000 ఆర్థిక సాయం అందించమన్నారు. అదే గ్రామానికి చెందిన కర్ని రవికుమార్ 5 సంవత్సరాలుగా దయాలసిస్ పేషంట్ కి మందులు నిమిత్తం రూ.10,000లు సాయంగా అందించామన్నారు. ప్రజలకు సాయి మందిరం ఆత్మసంతృప్తి కలుగుతుంది అన్నారు. ఇదేవిధంగా కరోనా సమయంలోనూ పలు గ్రామాల్లో నిత్యవసరాలు పంపిణీ, చనిపోయినవారికి దహన సంస్కరాలు, పేద విద్యార్థులకు ఆర్థికసాయం, వైద్యం నిమిత్తం ఆర్థికసాయం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని. భవిష్యత్తులో ఎవరికైన ఇబ్బందులు కారణంగా సాయం అవసరం అయితే కారుణ్య ప్రశ్న సంప్రదిస్తే తక్షణస్థాయం అందిస్తామని ఆయన వెల్లడించారు.

# రాజా జయంతి సందర్బంగా గోపి,నారాయణస్వామి పలు సేవా కార్యక్రమాలు

--రాజన్న సేవా స్ఫూర్తితో రోగులకు పండ్లు,రొట్టెలు,పాలు పంపిణీ
--రాజన్న ఆశయాల సాధనకు ఎమ్మెల్యే సత్యప్రభ కృషి
ప్రజాసేవే రాజన్నకు ఘన నివాళి
--ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం



**కాకినాడ జిల్లా ఆగస్టు 14( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** స్వర్గీయ వరుపుల రాజా 51వ జయంతి సందర్భంగా ఏలేశ్వరం టౌన్ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి ఆధ్వర్యంలో ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ వరుపుల రాజా ఆశయాలు,ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రాజన్న ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ ముందుకు సాగుతున్నారని అన్నారు.రాజా జయంతి సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం ద్వారా ఆయన సేవా స్ఫూర్తిని స్మరించుకున్నామని తెలిపారు. ప్రజలకు అండగా నిలవడమే రాజన్నకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,ఎండగుడి నాగబాబు,కోణాల వెంకట రమణ,పెంద్ర శ్రీను,రాయుడు చిన్న,కోట్ల కృష్ణ,కరోతు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా పై అప్రమత్తంగా ఉండాలి

వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీ తలారి రంగయ్య తనయుడు తలారి సాయి సూచన



**కంబదూరు ఆగస్టు :14(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** ఎన్నికల ఎస్ఐఆర్ సర్వే అనంతరం విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితా ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు( బీఎల్ఏ)లు క్షుణ్ణంగా పరిశీలించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ , మాజీ ఎంపీ ,పీఏసీ సభ్యులు ,కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య తనయుడు తలారి సాయి సూచించారు. కంబదూరు టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప ఆధ్వర్యంలో మండల బూత్ విభాగం కన్వీనర్ మీసేవ కుమార్ అధ్యక్షతన శుక్రవారం కంబదూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మల్లూరు ఈసప్ప తోటలో కంబదూరు గ్రామపంచాయతీ పరిధిలోని 8 గ్రామాలకు చెందిన జరిగిన ఈ సమావేశంలో,బూత్ లెవెల్ ఏజెంట్లతో వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బూత్ లెవెల్ వారీగా జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా చూడాలని, బోగస్ ఓట్లను గుర్తించి అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఎ ) లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ భీమేష్,జిల్లా బూత్ విభాగం కన్వీనర్ నీలి శంకరప్ప, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి,మండల కో ఆప్షన్ నెంబర్ ఫయాజ్,, నియోజకవర్గ వికలాంగుల విభాగం కన్వీనర్ ఐపాస్పల్లి పాత లింగ,మైనార్టీ విభాగం కన్వీనర్ దాదు, మల్లి,మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశులు, మండల డాక్టర్ల విభాగం కన్వీనర్ డాక్టర్ వీరేంద్ర, బీసీ సెల్ నాయకులు అండేపల్లి రమేష్, కుమ్మర గంగాధర, చెర్లోపల్లి ప్రకాష్, క్రాంతి, ఈడిగ పవన్, కావేటి రమేష్ , చక్రవర్తి, బేల్దారి హనుమంత రాయుడు, లోకేష్, నీళ్ల బాబు, బేల్దారి రామకృష్ణ ,బేల్దారి అనిల్,ఓంటా రెడ్డిపల్లి శ్రీనివాసులు, హనుమంతు,వడ్డే కుమార్,అంజి, కిషోర్, అలీ భాష,ప్రసాద్, జల్లిపల్లి అంజి,మారుతి, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదీ వైబ్ కనిపిస్తుంది!




ఎంసీ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అమీర్ లోగ్'. రమణారెడ్డి సోమ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాధవి రెడ్డి సోమ నిర్మాత. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సంస్థ ఈ చిత్రాన్ని ఈ నెల 21న విడుదల చేస్తున్నది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రమణారెడ్డి చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'హైదరాబాదీ వైబ్ ఉన్న సినిమా ఇది. ఇక్కడ ప్రజల జీవితానికి ప్రతీకలా ఉంటుంది. ఈ కథలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. హైదరాబాదీ నేటివిటీ అందరిని మెప్పిస్తుంది' అన్నారు. బస్తీలో పుట్టి పెరిగిన తాను..ఓ బస్తీ కథతో తయారైన సినిమాలో నటించడం ఆనందంగా ఉందని హీరో ఎంసీ హరి పేర్కొన్నారు. వేద జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్‌సాయి, దర్శకత్వం: రమణా రెడ్డి సోమ.



# కర్నల్ వెంకట్‌రెడ్డి కామెడీ

అగ్ర కథానాయకుడు వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి ఓ భారీ వినోదాత్మక మల్టీస్టారర్‌ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. వెంకీ సరసన కీర్తి సురేశ్, కల్యాణ్‌రామ్‌కి జోడీగా కృతి శెట్టి నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. 40ఏండ్ల సినీ ప్రస్థానాన్ని వెంకటేశ్ పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌లో, సన్ గ్లాసెస్, స్కార్ఫ్ ధరించి పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న వెంకటేశ్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఓ స్పోర్ట్ యుటిలిటి వెహికల్ పక్కన నిల్చుని సీరియస్‌గా చూస్తున్న ఆయన లుక్‌ని బట్టి ఇందులో రగ్గ్‌డ్ మిలటరీ ఆఫీసర్‌గా వెంకటేశ్ కనిపించబోతున్నారనే విషయం అర్థమవుతున్నది. కౌంటర్ టెర్రరిజం, హోస్టేజ్ నెగోషియేషన్‌లో నిపుణుడైన 'కర్నల్ వెంకట్‌రెడ్డి'గా ఈ పోస్టర్ ద్వారా వెంకటేశ్‌ని పరిచయం చేశారు. వెంకీ, కల్యాణ్‌రామ్ మధ్య ఉండే కెమిస్ట్రీ, కామెడీ సినిమాకు మరింత బలాన్ని చేకూర్చనున్నాయని, హ్యూమర్, ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాతో సాగే అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైనర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సమర్పణ: సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, శ్రీమతి అర్చన.



# పోతురాజు ఆహార్యంలో మేఘాంశ్

రియల్‌స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా ఓ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతున్నది. లెల్లా రోహిత్ దర్శకుడు. లెల్లా రాహుల్ నిర్మాత. ఆగస్ట్ 15న శ్రీహరి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సంస్కృతిలో భాగమైన పోతురాజు ఆహార్యంలో ఉన్న మేఘాంశ్ శ్రీహరి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోతురాజు గెటప్‌లో మేఘాంశ్ కనిపిస్తుండగా, అతని నేపథ్యంలో శ్రీహరి కూడా కనిపిస్తుండటం ఈ ఫస్ట్‌లుక్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే 50శాతం ఈ సినిమా షూటింగ్‌ని పూర్తి చేసుకున్నదని, త్వరలోనే టైటిల్ గ్లింప్స్‌ని కూడా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఈ గ్లింప్స్ ద్వారా ఈ సినిమాలోని హీరో ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నట్టు వారు తెలిపారు.

# తెలంగాణ ప్రేమకథ శనార్తి



'రాజు వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్‌రాజ్, తెలంగాణ జానపద గీతాల ద్వారా పేరు తెచ్చుకున్న నాగదుర్గ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'శనార్తి' శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంపత్‌నంది టీమ్ వర్క్స్, శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ పతాకాలపై కేవీ శ్రీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజ్‌గణేష్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన టైటిల్ పోస్టర్ 'ఏ టేల్ ఆఫ్ కల్చర్' అనే ట్యాగ్‌లైన్‌తో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, వేడుకల్ని ప్రతిబింబించేలా ఉంది. అగ్ర దర్శకుడు, చిత్ర నిర్మాతల్లో ఒకరైన సంపత్‌నంది చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తెలంగాణ పల్లెల్లో ప్రజలు ఆత్మీయంగా పలకరించుకునే సందర్భంలో ఉపయోగించే పదం 'శనార్తి'. ఈ ప్రేమకథకు ఈ పదం అచ్చంగా సరిపోతుంది. అఖిల్‌రాజ్-నాగదుర్గ జోడీ ఈ కథకు బాగా కుదిరారు' అన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, సమర్పణ: ఆదిత్య మూవీస్, దర్శకత్వం: రాజ్‌గణేష్ ఉప్పునూత



# కీర్తి నిజంగా వేరే లెవల్

కీర్తిసురేశ్ తెరపైనే కాదు. రియల్ లైఫ్‌లోనూ షార్ప్‌గా ఉంటారు. తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టడంలో ఆమె శైలి ప్రత్యేకంగా ఉంటుంది. తాజాగా ఆమె నాని హీరోగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో భాగమైంది. ఆ సినిమాలోని ఓ ప్రత్యేక గీతంలో కీర్తి సురేశ్ నర్తించింది. ఈ విషయంపై ఓ యువతి.. అవకాశాలు లేక ఐటమ్ సాంగ్ చేసిందంటూ కీర్తి సురేశ్‌ని విమర్శిస్తూ తన ఇన్‌స్టాలో ఓ వీడియోని షేర్ చేసింది. పైగా 'ది ప్యారడైజ్' సినిమాను కన్నడ సినిమాగా ఆమె ఆ వీడియోలో పేర్కొన్నది. ఈ విమర్శపై కీర్తి సురేశ్ కూల్‌గా తనదైన శైలిలో సమాధానమిచ్చింది. 'ది ప్యారడైజ్'ని కన్నడ సినిమా అనడంపై 'వేరే లెవల్..' అంటూ కీర్తి సైటైర్ విసిరింది. 'చిన్న కరెక్షన్.. నాని నటిస్తున్న తెలుగు సిని మా.. కన్నడ సినిమా కాదు' అంటూ కౌంటరిచ్చింది. అంతే.. సరిగ్గా చెప్పావ్ అన్నట్టుగా పలువురు నెటిజన్లు కీర్తి సురేశ్‌ని అభినందిస్తూ కామెట్లు పెడుతున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,